# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 11, జనవరి 2023 | 16 పేజీలు


## కేంద్ర ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

### కేంద్ర అభివృద్ధి, సహకార శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మ



2లో...

## జోలె పట్టైనా..

# రాజకీయం చేస్తా



- కష్టాలుంటాయని తెలిసే అవమానాలపై నోరు విప్పా
- పుట్టుకతో డబ్బు పోగేసుకొని పుట్టిన వ్యక్తినేమి కాదు
- చావైనా బతుకైనా ప్రజాక్షేత్రంలోనే ఉంటా
- అవమానించింది చాలక కాకుల్లా పొడుస్తారా
- సెక్యూరిటీ ఇవ్వమని నేనెన్నడూ అడగలేదు
- ఉన్న ఇద్దరు గన్‌మెన్‌లను వెనక్కు తీసుకున్నా అభ్యంతరం లేదు
- నన్నెలా కాపాడుకోవాలో ప్రజలకు తెలుసు
- అధికార మదం తలకెక్కిన వారికి ప్రేమతత్వం తెలియదు
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2 లో..



జోలె పట్టైనా రాజకీయం చేస్తా

కాష్టాలుంటాయని తెలుసు.. ఆర్థిక ఇబ్బందులు ఉంటాయని తెలుసు.. నాకు ఆర్థిక ఇబ్బందులు వచ్చిన రోజున జోలెపట్టుకొని ప్రజల్లో తిరుగుతాకానీ రాజకీయం మాత్రం చేస్తానని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రో...మంత్రో నన్ను ఇబ్బంది పెడతారని భయపడతూ కూర్చుంటే ఈ జన్మకు అర్థమే లేదని అన్నారు. అధికార మదానికి, ప్రేమతత్వానికి జరుగుతున్న ఈ సమరంలో ప్రజలు సమయం చూసి తీర్పు చెబుతారని అన్నారు. సెక్యూరిటీ తగ్గించడం కాదు.. ఉన్న ఇద్దరు గన్‌మెన్‌లను వెనక్కు తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని ప్రజలే తనను కాపాడుకుంటారని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే సంక్రాంతి గంగిరెద్దుల వాడిని కాదని నిత్యం ప్రజల్లో ఉండటమే తనకు తెలిసిన రాజకీయమని అన్నారు.మంగళవారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త



## పేరుకే సొసైటీ..

## పెత్తనం మొత్తం

# లిక్కర్ డాన్‌దే

- పెసా చట్టం కాగితాలకే పరిమితం
- గోదావరి గర్భంలో భారీ యంత్రాలతో అక్రమ ఇసుక రవాణా
- పగలూ .. రాత్రుళ్ళు తేడా లేకుండా ఇసుక తోడేస్తున్న తోడేలు
- నిబంధన ప్రకారం ఉండాల్సిన నిఘా నేత్రాలు ఎక్కడా ..?
- నిబంధనలు కాపాడడానికా.. దగ్గరుండి అక్రమవ్యాపారం చేయడానికా మైనింగ్ అధికారులున్నది..?
- రేగుబల్లి ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమాలపై స్పందించిన టీఎస్ఎండీసీ పీవో

2 లో..

16లో...

## సీఎం పర్యటనకు జిల్లా అధికారులు సర్వం సన్నద్ధంగా ఉండాలి

- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్

## సీఎం బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు

ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



16లో...

## రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులు అరెస్టు

### నిందితుడి నుండి 10 లక్షల విలువ చేసే బంగారం, వెండి, చోరీ సొత్తు రికవరీ

ఖమ్మం క్రై, ప్రభాతవార్త

ఖానాపురం హవేలి పోలీసన స్టేషన్ కేసులో నిందితుడి నుండి (6) లక్షల విలువ చేసే



2లో...



2లో...

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

- పది అసెంబ్లీ, ఎంపి స్థానాలు సోనియాకి కానుక
- మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపికి స్థానం లేదు
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి రేణుకాచౌదరి

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి-ఖమ్మం

ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ ఖిల్లా లాంటిదని మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుకాచౌదరి అన్నారు. మంగళవారం ఆమె ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించి అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడటం ఖాయమని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, చౌదరి ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో సాక్షాత్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం ఎంపి సీటుకోసం దాదాపు రూ.36కోట్లు ఖర్చు చేశారని, అయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థిగా

# జోలె పట్టైనా రాజకీయం చేస్తా

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 10ః అవకాశం, అవసరం ఉన్న ప్రతి చోట తనను వాడుకుని వదిలేశారని, అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు తనను, తన అనుచరులను పెడుతున్న ఇబ్బందులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార బీఆర్ఎస్‌కు హెచ్చరిక చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడిని రగిల్చిన పొంగులేటి కొత్త ప్రయాణానికి పినపాక నియోజకవర్గం వేదికగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కార్యకర్తలు, తన అనుచరుల అభీష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించుకునేందుకు తొలి సమావేశాన్ని పినపాక నియోజకవర్గంలోని మణుగూరు కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక సమ్మక్క సారక్క గుడి వద్ద నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 1000 మంది ముఖ్య అనుచరగణంతో శ్రీనివాసరెడ్డి బృందం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ అదినాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ హామీ మేరకు గులాబి కండువా కప్పుకున్న తనకు ఆది నుంచి అవమానాలే ఎదురయ్యాయన్నారు. సందర్భం వచ్చినప్పుడు ప్రతి అంశాన్ని కూలంకుశంగా అనుచరులతో పంచుకోవడానికి మరో వేదిక ఎంచుకుంటానన్న పొంగులేటి ఇప్పటి వరకు జరిగిన ఇబ్బందులు దిగమింగుకుని ప్రయాణం చేస్తున్నామన్నారు. 2023 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా జనవరి 1న తమకు జరిగిన అవమానాలను మీడియా ముందు వ్యక్తపరిచినందుకు గింజుకుంటున్న అధినాయకత్వం ఇన్నాళ్లపాటు తాము పడుతున్న ఇబ్బందులకు ఏదైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు. మాటలు చెప్పి కాలయాపన చేసి కార్యకర్తలను, నాయకులను మోసం చేసేది లేదని, ప్రత్యామ్నాయం తప్పదని తన మనస్సులోని మాటను బయట పెట్టారు. రాబోయే ఎన్నికల్లో తనను నమ్ముకుని ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించాలనుకున్న ప్రతి ఒక్కరు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. పార్టీని అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారని తన మీద వస్తున్న అపవాదుకు మరో వేదికపై ఖచ్చితమైన ఖర్చులతో కూడిన వివరాలు అందజేస్తానన్నారు. టీఆర్ఎస్‌లోకి రాకముందే తనకు కాంట్రాక్టు పనులు ఉన్నాయని, టీఆర్ఎస్‌లో చేరిన తరువాత తాను చేపట్టిన ప్రతి కాంట్రాక్టు పనికి ముట్టజెప్పిన లెక్కలు వివరంగా అందిస్తానన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోవడంలో విఫలమైన ప్రభుత్వం తన సొంత ఖర్చులతో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి నిత్యం ప్రజల్లో ఉంటూ తాను ఉన్నానన్న భరోసా ఇస్తున్న ప్రతి సారి ఆ సేవలు కూడా భూతుతో జతకడుతున్న నేతలను ఈ వేదిక నుంచి ఏమని సంభోదించాలో అర్థం కావడం లేదన్నారు. సంక్రాంతికి వచ్చిపోయే గంగిరెద్దులా తాను చుట్టపు చూపుగా రావడం లేదన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలు తీర్చడం కోసమే రాజకీయాన్ని ఎంచుకున్నానన్నారు. కష్టాలు పెట్టడం అధికారంలో ఉన్నవారి నైజం అని ఇన్నాళ్లపాటు కేసీఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని తండ్రీ కొడుకుల బంధంగా భావించానని, ఇక బంధాలు, బందుత్వాలు లేవన్నారు. ఉద్దేశపూర్వంగా తనకు అడగకుండానే కల్పించిన సెక్యూరిటీని తొలగించిన ప్రభుత్వం తాను ఒంటరి వాడినని భావిస్తే పిచ్చితనం అవుతుందన్నారు. తనను ఒంటర్ని చేసి గద్దల్లా పొడవాలనుకుంటే మౌనంగా భరించడం జరగదన్నారు. గొంతు విప్పకుండా తాను ఉండలేనని పదవుల కోసం పాకులాడే మనస్థత్వం తనది కాదని పేర్కొన్న పొంగులేటి బీఆర్ఎస్‌పై ఇక తిరుగుబాటు తప్పదన్న రీతిన తన ప్రసంగాన్ని ముగించారు. పినపాక నియోజకవర్గం వేదికగా జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుపై ప్రత్యేక ఆరోపణలు తన నోటిగుండా రాకుండానే మిగిలిన నేతలతో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తించారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

తనకు ఒక్కరూపాయి ఖర్చు చేయకున్నా 4లక్షల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సయితం గులాబీకి ఉమ్మడి జిల్లాలో వచ్చింది కేవలం ఒకసీటు మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పై ప్రజలకు అభిమానం ఉన్నదని వచ్చే ఎన్నికల్లో తిరిగి తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జిల్లాల్లోని పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. దేశంలో ఈ పార్టీ తెచ్చిన విప్లవాత్మక మార్పులు శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటుగా, విద్య వైద్య ఉపాధిరంగాల్లో అనేక సంస్కరణలు కాంగ్రెస్ తెచ్చిందన్నారు. పాలకులను సయితం పౌరులు నిలదీసే సమాచార హక్కు చట్టాన్ని మా పార్టీపాలనలోనే వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఐటి రంగంతో పాటుగా శాస్త్ర సాంకేతికతకు బలమైన పునాదులు వేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టింది పివి నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడేనన్నారు. ఇదిలా ఉంటే రాహుల్‌గాంధీ చేపట్టిన బారత్‌జోడో యాత్రం జాతిని ఆలోచింపచేస్తున్నదన్నారు. రాహులగాంధీ తాత దేశ తొలిప్రధాని జవ్హార్‌లాల్‌నెహ్రూ దేశ అభివృద్ధికి వేసిన పునాదులు, ఏమేరకు ఉన్నాయో ఏమేరకు ధ్వసం అవుతున్నాయోనని వెదుకుతూ జోడో యాత్ర సాగుతున్నదన్నారు. రాహుల్‌తో భుజం భుజం కలిపి అనేక రంగాల మేధావులు సుప్రసిద్ధులు నడుస్తున్నారని ఆయన యాత్రకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నారన్నారు. 3500 కిలోమీటర్ల ఆయన యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల్లో నూతనోత్తేజాన్ని నింపిందన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌ని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలకు అందుబుటులో ఉండేందుకు ఈ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించానన్నారు. తాను ఖమ్మం జిల్లా ఆడబిడ్డనేనని, అందుకే జిల్లా ప్రజలతో అనుబంధం ఎప్పటికీ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఖమ్మం జిల్లా ప్రజలు గుర్తించడంలేదన్నారు. అధికార పార్టీ ఎంఎల్ఏ లు అభివృద్ధికన్నా అక్రమాలే ఎక్కువ చేస్తున్నారని, విమర్శించారు. ఖమ్మం అర్బన్‌లో ఉన్న కోతులగుట్ట అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అక్రమ మట్టితోలకాలతో లోయగా మారిందని లక్షలాది రూపాయలు ఈ మాఫియా సంపాదించిందని ఆరోపించారు. దీనిపై రెవెన్యూ శాఖకు తాను ఫిర్యాదు చేయబోతున్నట్లు చెప్పారు. రూ.20కోట్లు ఖర్చు చేసి నిర్మించిన నూతన బస్‌స్టాండ్ వర్షం కురిస్తే వాటర్‌ఫాల్‌గా మారిందన్నారు. దాని డొల్లతనాన్ని వీడియో తీసిన వ్యక్తిపై కేసుపెట్టిన చరిత్ర ఈ ప్రజాప్రతినిధులదన్నారు. తాను కేంద్రమంత్రిగా ఉండగా, పాలేరు నుంచి పర్ణశాల దాకా టూరిజం అభివృద్ధికి కృషి చేశానన్నారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, పాఠశాలలు తనహయాంలోనే తెచ్చానన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలు కూడా తన కృషితోనే ఏర్పడ్డాయని, కాంగ్రెస్ ఓట్లతో గెలిచి, సంతల్లో గొర్రెలమాదిరి అమ్ముడుపోయిన ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

### మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపికి స్థానంలేదు :

మత విద్వేషాలను రెచ్చగొట్టి హిందువుల ఓట్లు పొందాలని చూసే బిజెపికి ఇక్కడ స్థానం లేదన్నారు. ఆ పార్టీ పాలనలో ప్రజలు అన్నివిధాలా నష్టపోయారని అమె చెప్పారు. కనీస స్థాయి ఓట్లు కూడా లేని బిజెపి ఇక్కడేదో చేస్తామంటే తెలంగాణా ప్రజలు నమ్మరని, అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ కార్పొరేటర్ నాగళ్ళ దీపక్‌చౌదరి, నాయకులు మద్ది శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మహిళాకాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీరెడ్డి, పగడాల మంజుల, జిల్లా నాయకులు నున్నా రామకృష్ణ, మైనారిటీ సెల్ నాయకులు ఛోటే బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు కె.వెంకటరత్నం, పైడిపల్లి కిషోర్, కట్ల రంగారావు, మిక్కిలినేని నరేంద్ర, కార్పొరేటర్‌లు మంజుల, రఫీదాబేగం, నాయకులు మహ్మద్ ముస్తఫా, రామూ మ్రర్తి నాయక్, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

**ఖమ్మం,జనవరి 10, ప్రభాతవార్త ః**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలుపై కేంద్రం ఈ శాస్త్ర దృష్టాలు అభివృద్ధి, సహాకార శాఖ సహాయ మంత్రి బీఎల్ వర్మ మంగళవారం సమీక్షించారు. పరిశ్రమలు, సహాకార, వ్యవసాయ, గ్రామా భివృద్ధి, ఉద్యానవని, మత్స్య, బ్యాంకింగ్, మహిలా శిశు సంక్షేమ శాఖ, జాతీయ రహదారులు పురోగతిపై కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడు తూ.... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విధాలకు అత్యది.కంగా నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో జాతీ య రహదారుల అభివృద్ధికి రూ. 8వేల 5వందల కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ భారత్ పథకం కింద గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, చెల్లింపులు, వినియోగంపై మంత్రి వివరా లను సమీక్షించారు. 100శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడం ద్వారా జిల్లాను కేంద్ర సహాకార శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న ఋణా లు, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో అమలుకు చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. రూ. 3లక్షలలోపు రుణాలను సహాకార సొసైటీ ద్వారా , రూ. 5లక్షలు రుణాలను నాబార్డు ద్వారా మంజూరు చేయించాలన్నారు. ఈ సందర్బంగా జిల్లాకు చేరుకున్న ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సహాకార శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మకు కలెక్టరేట్ వద్ద అదనపు కలెక్టర్ ఎస్ మధుసూదన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మదుసూదన్, జిల్లా రెవిన్యూ అదికారి శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అదకిఆరి విద్యావందన, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె సత్యనారాయణ, బీసీ అభివృద్ధి అధికారి రజ్యోతి, సహకార శాఖాధికారి విజయకుమారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల, ఉద్యానవన శాఖాధికారి అనసూయ, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి సంధ్యారాణి, జిల్లా పరిశ్రమల శాఖాధికారి అజయ్‌కుమార్, మత్స్య శాఖాధికారి ఆంజనేయస్వామి, జాతీయ రహదారుల శాఖ జిల్లా పీడీ దుర్గాప్రసాద్, లీడ్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ సోములు పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులు అరెస్టు

బంగారం, వెండి చోరీ సొత్తు రికవరీ వివరాలను ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ వెల్లడించారు. మంగళవారం ఉదయం సుమారు 7 గంటలకు సీసీఎస్, ముదిగొండ పోలీసులు వి వెంకటాయాపాలెం వందనం క్రాస్ రోడ్డు దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకోని విచారించినట్లు సీపీ విష్ణు యస్. వారియర్ విలేకర్ల సమావేశంలో నిందితులతో పాటు వారి వద్ద స్వాధీనం చేసుకున్న అభరణాలు, నగదు వివరాలు వెల్లడించారు. నిందితులు భద్రాద్రి కొత్తగూడెంల జిల్లా, కొత్తగూడెం న్యూ గొల్లగూడెం గ్రామానికి చెందిన వరికప్పల వెంకటేష్, కారుకొండ రామవరం గ్రామం. లక్ష్మీదేవిపల్లి మండలంకు చెందిన నారసాని రమేశ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జాల్సాలకు అలవాటుపడిన నిందితులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్ధేశ్యంతో నేర ప్రవృత్తి ఎంచుకొని ముదిగొండ మండలం వల్లభి బంగారం షాపులో దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.

### స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:

నిందితుల నుంచి (23) గ్రాముల బంగారం, (12) కేజీల వెండి వస్తువులు మొత్తం బంగారం, వెండి విలువ సుమారు రూ. (10) లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం, వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు.

# పేరుకే సొసైటీ .. పెత్తనం మొత్తం లిక్కర్ డాన్‌దే..

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మీదుగా చర్ల, వెంకటాపురం మండలాల నుండి ప్రతి రోజు వందలాది ఇసుక లారీలు అధిక బరువుతో ప్రయాణిస్తున్నాయి. ఇట్టి ప్రయాణిస్తున్న ఇసుక లారీలపై మైనింగ్ శాఖ నుండి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు దొరికినంత దండుకుని చూసి చూడనట్లు విడిచిపెడుతున్నారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. మైనింగ్ శాఖ (టీఎస్ ఎండీసీ) నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల వద్ద ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విధులు నిర్వహిం చాల్సి ఉంది. అయితే దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రా మం సమీపంలో గోదావరి ఒడ్డున నిర్వహిస్తున్న ఇసుక క్వారీ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా నడుస్తు న్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాంతపు ఇసుక క్వారీ ఒక గిరిజన సొసైటీ పేరు మీద నిర్వహిస్తుండగా దీని వెనుక ఒక మద్యం వ్యాపారవేత్త నిర్వహిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. మైనింగ్ శాఖ నుండి 220లక్షల క్యూబిక్ మీటర్లు అనుమతి పొందిన ఇసుక క్వారీ నుండి భారీ స్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా టీ ఎస్ఎండీసీ అధికారుల కన్నుసన్నల్లోనే రాత్రుళ్ళు కూడా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### –పెసా చట్టం కాగితాలకే పరిమితం

ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టం నిబంధనల ప్రకారం గిరిజన సొసైటీలే ఇసుక ర్యాంపులు నిర్వహించాల్సి ఉండగా అట్టి సొసైటీల పేరుతో ప్రముఖ వ్యాపారవేత్తలు బహిరంగంగానే ఇసుక వ్యాపారం చేస్తున్నారు. చట్ట నిబంధనల ప్రకారం సొసైటీ సభ్యులకు జీవనభృతి కల్పి స్తూ సభ్యుల ద్వారా గోదావరి నుండి ట్రాక్టర్‌లలో నింపి గోదావరి ఒడ్డు ప్రాంతంలో డంపింగ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పజెప్పాల్సి ఉంటుంది. అట్టి తోలిన ఇసుకకు క్యూబిక్ టన్నుల ప్రకారం లెక్క కట్టి సొసైటీకి మైనింగ్ అధికారులు నగదు చెల్లిస్తారు. లారీ యజ మా నులు ఇసుక కొరకు టీఎస్ఎండీసీ ఆన్‌లైన్‌లో చలా నా చెల్లించి అట్టి చలానాను స్టాక్ పాయింట్‌ల వద్దకు వచ్చి మైనింగ్ అధికారులకు చలానాను సమర్పిం చి ఇసు క రవాణా పత్రాలను (వేబిల్)ను పొందుతారు. ఆ విధం గా నిర్వహించిన విధులలో అక్రమాలకు తావు లేపుతూ రేగు బల్లి ఇసుక ర్యాంపులో యద్ధేశ్చగా అక్రమ ఇసుక వ్యా పారం చేస్తూ కోట్ల రూపాయలు వెనకేసు కుంటు న్నా రు. నేరుగా టీఎస్ఎండీసీ అధికారుల పర్యవే క్షణ సమ యం పూర్తి అయిన తరువాత భారీ లోడింగ్ యంత్రా లను గోదావరి గర్భంలోకి దింపి లారీలలో లోడ్ చేసి నకిలీ వేబిల్లులతో రవాణా చేస్తున్నట్లు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇది పూర్తిగా పెసా చట్టానికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### –పగలూ .. రాత్రుళ్ళు తేడా లేకుండా ఇసుక తోడేస్తున్న తోడేలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకే లారీలకు ఇసుకను లోడ్ చేయాల్సి ఉంది. కానీ ఇసుక సొసైటీలు వెనక చక్ర ం తిప్పుతున్న గుత్తేదారుడు అధిక భాగం రాత్రుళ్ళ సమ యంలోనే నేరుగా గోదావరిలో లోడ్ చేసి అక్రమ రవాణా చేస్తున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గోదా వరిలో నేరుగా ఇసుక లారీలలో లోడ్ కావడం వెనుక దారి పొడుగునా నీటిని కార్చుకుంటూ లారీలు ప్రయా ణిస్తుంటే జాతీయ రహదారులు బురదమయంగా మారు తున్నాయని, ఇంత జరుగుతున్నా అధికారుల దృష్టి కేంద్రీకరించకపోవడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తు న్నాయి. భద్రాచలానికి సుమారు 20 కిలోమీటర్ల దూరం లో ఉన్న ఈ ఇసుక ర్యాంపు నుండి రాత్రి 8 గంటల సమయం నుండి ఉదయం 6 గంటల వరకు యద్ధేశ్చగా పరిమితికి మించి అధిక బరువుతో ఇసుక లారీలు ప్రయాణిస్తున్నా మైనింగ్ అధికారులు, రెవెన్యూ, పోలీసు, రోడ్డు రవాణా శాఖ అధికారులు అటు ఛాయల్లో కూడా వెళ్ళకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### –నిబంధనలు కాపాడడానికా .. దగ్గరుండి అక్రమవ్యాపారం చేయడానికా మైనింగ్ అధికారులున్నది?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల వద్ద నిర్వహణా పద్దతిని తెలియజేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అట్టి దాఖలాలు ఎక్కడా కనిపించకపోవడం, దీని వెనుక మైనింగ్ అధికారుల పాత్ర ఏమిటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. నిఘా నేత్రాలే కనుక ఏర్పాటు చేసి ఉంటే ఈ అక్రమ ఇసుక రవాణాకు అవకాశాలు ఉండవని, అందుకనే అటువంటి ఏర్పాట్లకు అధికారులే దూరంలో ఉంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రాచలం మీదుగా ప్రయాణించే ఇసుక లారీలు 10 చక్రాల వాహనం నిబంధనల ప్రకారం 20 టన్నుల బరువుతో ప్రయాణించాల్సి ఉండగా 30 నుండి 40 టన్నుల అధిక బరువుతో, అదేవిధంగా 12 చక్రాల వాహనం 25 టన్నులతో ప్రయాణించాల్సి ఉండగా 35 నుండి 45 టన్నుల అధిక బరువుతో ప్రయాణిస్తున్నా .. అంతా సక్రమంగానే ఉన్నట్లు, ఇటు మైనింగ్ అధికారులు, అటు రోడ్డు రవాణా శాఖ అధికారులు దగ్గరుండి మరీ అనుమతులు కల్పించడం వెనుక భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "విచిత్రమైన విషయం ఏమిటంటే దుమ్ముగూడెం మండలం నుండి భద్రాచలం వరకు ఏ ఒక్క చోట వేబ్రిడ్జ్ కాటా పాయింట్‌లు లేకపోయినా ఈ ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన లారీలకు మైనింగ్ అధికారులు ర్యాంపు వద్దనే ఫలానా లారీకి, ఫలానాలో ఇన్ని టన్నుల బరువుతో కూడిన లోడ్‌ను నింపినట్లుగా వేబిల్లులో పొందుపరచడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### –రేగుబల్లి ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమాలపై టీఎస్ఎండీసీ పీవోను ప్రభాతవార్త వివరణ కోరగా..

రేగుబల్లి ఇసుక ర్యాంపుపై వస్తున్న ఆరోపణలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్ఎండీసీ పీవో యల్లయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా ... దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామం గోదావరి వద్ద నిర్వహిస్తున్న ఇసుక క్వారీ రామారావుపేటకు చెందిన గిరిజన సొసైటీ సభ్యులతో నిర్వహించబడుతుందని, ఇది పూర్తిగా నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి రోజు వారి కార్యాలయంకు సంబంధించిన ముగ్గురు వ్యక్తుల సమక్షంలో వేబిల్లు జారీ ద్వారా ఇసుక రవాణా జరుగుతుందని తెలియజేశారు. ఇసుక క్వారీ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు పైన, సొసైటీ కాలపరిమితి పైన, సొసైటీ సమీపంలో వేబ్రిడ్జి కాటాలు లేకపోవడం పైన, రాత్రి పూట నేరుగా గోదావరిలో భారీ యంత్రాలతో లారీలకు ఇసుక నింపుతున్నారనే ఆరోపణలపై ప్రభాతవార్త ఆరా తీయగా అటువంటివి తన దృష్టికి రాలేదని, పరిశీలించి తప్పులు జరిగితే వాటిపై చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# లాయర్ కుటుంబానికి న్యాయం జరగాలని కోర్టు ఎదుట నిరాహారదీక్ష

ఖమ్మం, ప్రభాతవార్త

న్యాయవాదులు క్రిస్టఫర్ -అనురాధ దంపతులపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖక్కడ జిల్లా కోర్టు ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు . ఈ దీక్షలకు సంఘీభావంగా అనేక మంది వివిధ వర్గాల, కుల సంఘాల, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఖమ్మం కోర్టులో న్యాయవాదులుగా పని చేస్తున్న మోజెస్ క్రిష్టఫర్, ఆవుల అనురాధ దంపతులపై దాడి ఘటనను పలువురు ఖండించారు. న్యాయవాది కుటుంబంపై దాడి చేసిన వారిని అపార్టుమెంట్ నుంచి ఖాళీ చేయిం





చాలని, దాడిచేసిన వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, , భద్రూ నాయక్, ఎన్ తిరుమలరావు, అబ్దుల్ రహమాన్, కామ ప్రభాకర్, శ్రీను, కిషన్‌నాయక్, పెరుగు వెంకటరమణ, ఉపేందర్‌నాయక్, చంద్రశ్రీ, కొట్టి సుధాకర్, రమ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమేళనం





ఖమ్మం, ప్రభాతవార్త

సత్తుపల్లిలోని జలగం వెంగళరావు డిగ్రీ కాలేజీలో 1983-86లో విద్యనభ్యసించిన డిగ్రీ పూర్వ విద్యార్థులు మంగళవారం ఖమ్మంలోని శ్రీశ్రీశ్రీ హోటల్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కలుసుకున్నారు. వివిధ హోదాల్లో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న పూర్వ విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. కళాశాల రోజుల్లో తమ జ్ఞాపకాలను, ఆ మధుర సంఘటనలను ఒకసారి నెమరవేసుకున్నారు. తమ కుటుంబ పరిస్థితులను ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. ఆ సమావేశానికి అతిథ్యం ఇచ్చిన ఈశ్వరప్రగడ రామచంద్రారావు, అందరిని ఒకే వేదిక దగ్గరకు చేర్చిన నున్నా సత్యనారాయణలను తోటి మిత్రులు అభినందించారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలోన ఈశ్వరప్రగడ రామచంద్రరావు, నున్నా సత్యనారాయణ, కొమ్మినేని ప్రసాదరావు, సత్తిరాజు, త్రిమూర్తులు, రమేష్‌కుమార్, కె.రామచంద్రరావు, గోస్‌పాషా, కమల్‌షా బేగ్, అక్బర్ ఖాన్, కొత్తూరు రాజా, శ్రీనివాసరావు, శివకుమార్, రవి, మోహన్‌రావు, నరసింహా, లక్ష్మినారాయణ, పి.ప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులు అరెస్ట్

ఖమ్మం,జనవరి 10, ప్రభాతవార్త :

ముదిగొండ మండలం వల్లభి గ్రామలో బంగారం షాప్‌లో చోరీ కేసులో, ఖానాపురం హవేలి పోలీసు స్టేషన్ పరిధిలో నిందితులను అదుపులోకి తీసుకున్న సీసీఎస్, ఖానాపురం హవేలి, ముదిగొండ పోలీసులు, ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో బంగారం షాప్‌లో చోరీ కేసులో నిందితుల నుండి రూ. 10లక్షల విలువ చేసే బంగారం, వెండి చోరీసొత్తు రికవరీ చేశారు. ఖానాపురం హవేలీ పోలీసు స్టేషన్ కేసులో నిందితుల నుండి రూ. 6లోల విలువ చేసే బంగారం, వెండి చోరిసొత్తు రికవరీ చేశారు. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మంగళవారం ఉదయం సుమారు 7గంటలకు సీసీఎస్, ముదిగొండ పోలీసులు వివి పాలెం వందనం క్రాస్ రోడ్ దగ్గర వాహానాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పందంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించినటుట్ల పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ కమిషనర్ కార్యాయలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులతో పాటు వారి వద్ద స్వాధీనం చేసుకున్న ఆభరణాలు నగదు వివరాలు వెల్లడించారు. నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో న్యూ గొల్లగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల వెంకటేష్, కారుకొండ రామవరం గ్రామం, లక్ష్మీదేవిపల్లి మండలంకు చెందిన నారసాని రమేష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందితులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నేర ప్రవృత్తి ఎంచుకొని ముదిగొండ మండలం వల్లభి



బంగారం షాప్‌లో దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.

## - స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు....

నిందితుల నుంచి 23గ్రాముల బంగారు నగలు, 12కేజీల వెండి వస్తువులు మొత్తం బంగారు, వెండి విలువ సుమారు రూ. 10లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం, వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు.

## - మరో నిందితుడు....

మంగళవారం ఉదయం 7గంటల సమయంలో ఖమ్మం సీసీఎస్, ఖానాపురం హవేలి పోలీసు స్టేషన్ పోలీసులు శ్రీశ్రీ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్న వాహానాల తనిఖీలో అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. నిందితుడు భగత్‌సింగ్ నగర్, చింతల్, కుత్బుల్లాపూర్ మండలం రంగారెడ్డి జిల్లాకు చెదిన మనిగండ్ల విజయ్‌కుమార్ చిన్ననను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందితుడు



ఎలాగైన డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నేర ప్రవృత్తి ఎంచుకొని గతంలో కూడా జీడిమెట్ల , బాలానగర్, సత్తుపల్లి, కొత్తగూడెం, జడ్చర్ల, భువనగిరి ఏరియాలలో దొంగతనములు చేశారు. అదే విధంగా ఖానాపురం హవేలి ఒక ఇంటిలో దొంగతనం చేశాడని చెప్పారు.

## - స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు....

నిందితుని నుండి 97గ్రాముల బంగారు నగలు, 724గ్రాముల వెండి వస్తువులు మొత్తం బంగారు, వెండి విలువ సుమారు రూ. 6లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం, వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు నిందితులను పట్టుకొని చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న ఖమ్మం సీసీఎస్, ఏసీపీ టీ రవి, ఏసీపీ ఖమ్మం టౌన్ ఆంజనేయులు, ఏసీపీ ఖమ్మం రూరల్ బస్వారెడ్డి, సీసీఎస్ సీఐ ఎన్ మల్లయ్యస్వామి, పీ నవీన్, ఖమ్మం రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు, ఖానాపురం హవేలి ఎస్‌హెచ్‌వో రామకృష్ణ, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బందిని, పోలీస్ కమిషనర్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## డబుల్ ఇంజన్ సర్కార్‌కు మద్దతివ్వండి
### - కేంద్ర సహాయ మంత్రి బిఎల్. వర్మ





తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త

హైవేల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 కోట్లు మంజూరు చేసిందని కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బిఎల్. వర్మ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం అన్నారుగూడెంలో రేషన్ దుకాణాన్ని సందర్శించి, ప్రధాని మోడి ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. అనంతరం సాయిబాబా ఆలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రధాని మోడి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలకు రూపకల్పన చేసిందని, పేదలందరికీ రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుందని వెల్లడించారు. నిన్నటివరకు టీఆర్ఎస్‌గా ఉన్న పార్టీ నేడు బీఆర్ఎస్‌గా మారిందని, ఖమ్మం జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చే విధంగా మద్దతు తెలపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పరిపాలన అద్భుతంగా ఉందని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష బిజెపి ద్వారా తీరనుందని, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అమలుచేసిన నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు మళ్ళిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఆపద వెంకట రామారావు, బాలాజీ నాయక్, గాదె నరసింహారావు, తొండపు మధు తదితరులు పాల్గొన్నారు. ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సివిల్ సప్లై డిటి రామ్‌చందర్, గిర్దావర్ రాధిక, వైరా సీఐ సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.


## కంటి వెలుగు సామగ్రి పంపిణి



తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త

తెలంగాణ కంటి వెలుగు పథకానికి సంబంధించి మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ పంచాయితీ కార్యదర్శులకు మెటీరియల్ అందజేశారు. మండలంలో 27 గ్రామపంచాయితీలకు గాను కంటి వెలుగుకు సంబంధించి కరపత్రాలు, సామాగ్రిని ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్, ల్యాబ్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం



మహబూబాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో ప్రజాకర్షణ పథకాలకు రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమై ముందుకు సాగుతున్న కేసీఆర్ ప్రజలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటూరన్నారు. ఈ సమావేశంలో నాయిని రంజిత్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, గద్దె రవి, సూదగాని మురళి, చిట్యాల జనార్ధన్, రాజు, అశోక్, యాస వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పీఆర్‌టీయూలోని ఉపాధ్యాయులు మంగళవారం స్థానిక నన్నపనేని హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, నన్నపనేని మోహన్ ప్రాథమిక పాఠశాల నందు పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధనికొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ప్రధానోపా ధ్యాయురాలు పద్మ, విజయరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మండలోజు బాలాజీ శ్రీనివాస్, సత్యవతి దంపతులు, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో అమ్మవారికి అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆయుర్వేద వైద్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యురాలు డా. ఈ.ఉషారాణి, ప్రజలకు తెలిపారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. వరంగల్, ఆర్‌డీడీ డా. రఘునాయక్ ఆదేశాల మేరకు ఈ వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో కీళ్ళవాతం, రక్తహీనత, నడుము నొప్పి, చర్మ రోగాలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, అజీర్ణం, కడుపు ఉబ్బరం, బీ.పీ.,షుగర్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరంలో 129 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మారాయిగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయుర్వేదం, చికిత్సపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్యంపై ఆమె అవగాహన కల్పించారు. మారాయిగూడెం గ్రామంలో జరిగిన ఈ ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని స్థానిక సర్పంచ్ టి.తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఈశ్వరి, రాజు, నర్సింహారావు, ఆశావర్కర్ జయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం.కే.బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్‌పీ నిర్వహిస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణాన్ని మేజర్ గ్రామపంచాయతీగా పరిగణిస్తూ వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు చేస్తున్నటువంటి దీక్ష శిభిరాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సందర్శించారు. దీక్షకు సంఘీభావాన్ని తెలుపుతూ భద్రాచలంను ఒకే పంచాయతీగా పరిగణిస్తూ వెంటనేఎన్నికలు



నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరగబోయే శాసనసభ సమావేశాల్లో కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## నిరుపేద కుటుంబాలకు చెందిన పాకలను కూల్చడం అన్యాయం

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ క్రాస్ రోడ్డు వద్ద పేద ప్రజలు, ఇండ్ల స్థలాలు లేని వారు వేసుకున్న గుడిసెలను ఫారెస్టు అధికారులు దౌర్జన్యంగా కూల్చి వేయడాన్ని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకుడు సాయన్న ఖండించారు. మండల పరిధిలోని అడవిరామవరం గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ .. 150 రోజులుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేద ప్రజల పాకలను దౌర్జన్యంగా తొలగించడం అన్యాయమని అన్నారు. సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతులమీదుగా భద్రాచలం నియోజకవర్గానికి సంబంధించిన 8 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ రూ. 4,10,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ నాయకులు తాండ్ర రమణారావు, ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిర్యాల రవికుమార్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు సతీష్, దేవకీ తదితరులు పాల్గొన్నారు.




# జీవో నెంబర్45ను ఉపసంహరించుకోవాలి : సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ శాఖ కార్యదర్శుల సమావేశం మర్లపాటి రేణుక అధ్యక్షతన స్థానిక బండారు చందర్‌రావు భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడానికి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గతంలో భద్రాచలం ప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన వాగ్దానాలను అమలు జరిపే బాధ్యత జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీసుకోవాలని, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు బాబురావు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి భద్రాచలంలో ముంపు నుండి రక్షించడం కోసం నిర్వాసితులను ఆదుకోవడానికి రూ. 1000 కోట్ల మంజూరు చేసినట్లు ప్రకటించారని, గతంలో రామాలయం అభివృద్ధి




కోసం రూ. 100 కోట్ల ప్రకటించారని, పోలవరం ముంపు వలన జరుగుతున్న నష్టాన్ని ఇటీవల వచ్చిన వరదల సందర్భంగా గుర్తించామని, స్వయాన ముఖ్యమంత్రి అంగీకరించిన నిర్దిష్టమైన ప్రకటన ఇప్పించాలని, అదేవిధంగా భద్రాచలంను ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీల విషయంలో ప్రభుత్వ వైఖరి ప్రకటించాలని తదితర డిమాండ్‌లను కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం సందర్భంగా ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రితో నిర్దిష్ట ప్రకటన ఇప్పించే బాధ్యత జిల్లా మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ తీసుకోవాలని అన్నారు. ఇటీవల 45 జీవో ద్వారా భద్రాచలంను మూడు గ్రామపంచాయతీలుగా విభజన చేస్తూ చేసిన ప్రకటనను ప్రభుత్వం విరమించుకోవాలని, పెసా చట్టాన్ని అమలు చేయాలని, భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచి తక్షణమే ఎన్నికలు జరపాలని కోరారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు సున్నం గంగ, బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, సంతోష్, నాగరాజు, జీవనజ్యోతి, చేగొండి శ్రీను, మాధవరావు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, భూపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :

సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలు బెంగుళూరు నగరంలో జనవరి 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ చర్ల మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యం.విజయశీల పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోరుతూ సీఐటీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా భద్రాచలంలో



సీఐటీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి హమాలీ యూనియన్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం చేయాల్సిన సమరశీల ఉద్యమాల గురించి మహాసభలో పలు తీర్మానాలను ఆమోదిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కార్మిక హక్కుల కోసం సీఐటీయూ నిర్వహిస్తున్న పోరాటాలను ప్రజల స్థాయికి తీసుకుని వెళ్ళి సాధారణ ప్రజలను కూడా కలుపుకుని ఉద్యమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. చర్లలో సీఐటీయూ వివిధ రంగాల నాయకురాళ్ళు శారద,లక్ష్మి, రాజమ్మ, ప్రసాద్, ముకుందం, రత్నావతి, పీ.రవి, చంద్రకళ, రమ్య, వెంకట్, రామాంజమ్మ, భానుమతి, వరలక్ష్మి, శమంతకమ్మ, భద్రాచలంలో పట్టణ నాయకులు నగరికంటి నాగరాజు, హమాలీ యూనియన్ నాయకులు సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలి

**బోనకల్, జనవరి 10, ప్రభాతవార్త :** పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి జిల్లాలో పలు మండలాల్లో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఎంజేబీసీ స్కూల్‌లో విద్యార్థులు గౌరవ వందనంతో ఉపాధ్యాయులు





పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ స్కూల్‌ను సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థులు ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని పరీక్షలను పండగలాగా ఆనందిస్తూ ఎదుర్కోవాలని తెలిపారు. నరేంద్రమోడీ సర్కార్ చాయ్ పే చర్చ లాగా పరీక్ష పే చర్చ కార్యక్రమాలు చేపడుతూ విద్యా విధానాలలో గణనీయమైన మార్పులు తీసుకొస్తున్నారని వెల్లడించారు. ముందుగా బోనకల్, మధిర బీజేపీ నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు వీరపనేని అప్పారావు, బీపీ నాయక్, గుగులోత్ నాగేశ్వరరావు, జంపాల రవి, తాళ్ళూరి సురేష్, కారంగుల మురళీకృష్ణ, సుమన్‌బాబు, మరీదు సరశ/రాముడు, మందపల్లి పాపారావు, గంగుల నాగేశ్వరరావు, ఇతర మండల నాయకులు. మధిర నియోజకవర్గ నాయకులు జిల్లా



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**బోనకల్, జనవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాదాయ దేవాలయ చైర్మన్‌గా నూతనంగా దేవాలయ చైర్మన్‌గా గార్లపాడు గ్రామానికిచెందిన తాతా గోపయ్యను దేవాదాయ శాఖ నియమించారు. మంగళవారం నూతన చైర్మన్ తాతా గోపయ్య ప్రమాణ స్వీకారానికి టీఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజు, దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్‌పెక్టర్ సమతాదేవి కలిసి పాల్గొన్నారు. నూతన చైర్మన్‌తో పాటు గొల్లమందల



రాజారావు, కేతినేని సత్యనారాయణ, కేతినేని వెంకటయ్య, తమ్మారపు యోగాలమ్మ, కొచ్చర్ల పావని, ముక్కపాటి లక్ష్మయ్య, జలగం వెంకయ్య, గుడికందుల వీరబాబు, కేతినేని లక్ష్మీనారాయణ, పాలకుర్తి రమ, కాంపెల్లి స్వాతిలను కమిటీ సభ్యులను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా కమల్‌రాజు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారెల్లి నర్సమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, ఉప సర్పంచ్ తాత లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు వివిధ పార్టీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఆధునాతన దోబీ ఘాట్‌ను సందర్శించిన మున్సిపల్ బృందం

**సత్తుపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:** రజకుల స్వయం ఉపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం అధునాతన యంత్ర సామాగ్రితో సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట్‌లో అధునాతనంగా నిర్మించిన దోబీ ఘాట్‌ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీరింగ్ బృంధం మరియు రజక సంఘం నాయకులు సందర్శించారు. ఐటీ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రజకుల ఉపాధి కోసం దోబీ ఘాట్‌ను నిర్మించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో సత్తుపల్లిలో నిర్మాణం కోసం రూ. 1 కోటి 45 లక్షలను మంత్రి కేటీఆర్ మంజూరు చేయడం జరిగింది. మంత్రి కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో రజకుల అభివృద్ధి కోసం రూ. 1 కోటి 50



లక్షలతో అధునాతన యంత్ర సామాగ్రితో నిర్మించినటువంటి దోబీ ఘాట్ వల్ల దాదాపు 100 కుటుంబాలకు పైగా ఆ దోబీ ఘాట్ ద్వారా ఉపాధి పొందుతన్నారని, అదే తరహాలో నియోజవర్గమైన సత్తుపల్లిలో కూడా రజకుల శ్రేయస్సు కోసం దోబీ ఘాట్‌ను అధునాతన యంత్ర సామాగ్రితో నిర్మించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంకల్పించారు. ఆయన సూచనల మేరకు సిరిసిల్లలో నిర్మించినటువంటి అధునాతన దోబీ ఘాట్‌ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత ఆధ్వర్యంలో మున్సిపల్ ఇఇ రంజిత్ కుమార్ రెడ్డి, ఏఇ అనిత, రజక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తమ్మారపు బ్రహ్మయ్య, నిమ్మటూరి రామకృష్ణ, ఆ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బెల్లం కొండ రాము, మల్లికంటి సత్యనారాయణ, పర్సా సోమయ్యల బృంధం సదర్శించారు. ఇట్టి అధునాతనమైన దోబీ ఘాట్‌ను ప్రస్తుత పరిస్థితులో ఇటువంటి దోబీ ఘాట్ రజకులకు ఉపయోగకరంగా ఉంటుందని, సత్తుపల్లిలో ఇటువంటి దోబీ ఘాట్ ని త్వరగా నిర్మించాలని ఆ సంఘం నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య, నిమ్మటూరి రామకృష్ణ, మల్లిఖార్జున్‌లు ప్రభాతతో వార్తతో అన్నారు.

# రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంజెపల్లి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కామేపల్లి, ప్రభాతవార్త:** ామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సమిరా, ఆ పాఠశాల సైన్స్ ఉపాధ్యా యులు పెసర ప్రభాకర్‌రెడ్డి రూపొందించి రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించిన ప్రాజెక్టును పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అధికారులు మంగళవారం అభినందించారు.గ్రామీణ ప్రాంతాలలో రైతులు అనేక రకాల పంటలను పండిస్తున్నారు. కానీ ప్రతి సంవత్సరం ఆయా పంటలు సాధు జంతువులు, క్రూర జంతు వులు బారిన పడుతున్నాయి. పంట పొలాలను కాపాడుకోవటంలో రైతులు వినూత్న పద్ధతులు అవలంభిస్తూ ఉంటారు. విద్యార్థిని సమీరా, సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి ఒక వినూత్నమైనటువంటి ఆలోచనతో





ఒక సైన్సు ప్రాజెక్టును రూపొందించారు. ప్రాజెక్టును నిర్మల్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఇన్స్‌పైర్ పోటీల్లో ప్రదర్శింపబడుతోంది. కాన్సెప్ట్ ప్రకృతిలో ప్రతి జీవికి ఒక శత్రువు ఉంటుంది. ప్రతి జంతువు కూడా వాటి సహజ శత్రువుకు భయపడు తుంది. ఈ ప్రకృతి సూత్రాన్ని ఆధారం చేసుకొని ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఇది ఏమంటే సోలార్ పవర్ ఉపయోగించి పంట పొలాల చుట్టూ కంచె వేస్తాము. ఆ కంచేను జంతువులు తాకినప్పుడు వెంటనే లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ యాక్టివేట్ అవుతుంది. వెంటనే మిరుమిట్లు గొలిపే కాంతి, క్రూర జంతువుల అరుపులతో కూడిన ధ్వనులు వస్తాయి. అప్పుడు ఆ జంతువులు చెదిరిపోతాయి. మన పంట పొలాలు సురక్షితంగా ఉంటాయి. సాధారణంగా మనం ఉపయోగిం చేటువంటి ఆడియో స్మార్ట్‌ఫోన్, లైట్ అండ్ బ్లూటూత్ సౌండ్ సిస్టం సహాయంతో ఈ ప్రాజెక్టును చేశారు. అతి తక్కువ ఖర్చుతో మన పంట పొలాలను కాపాడుకోవడం కోసం ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని విద్యార్థి షేక్ సమీరా, గైడ్ టీచర్ పెసర ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు.




## ఘనంగా అయ్యప్పల ఇరుముడి మహోత్సవం



**బోనకల్, జనవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో అయ్యప్ప స్వాములు 41రోజులు దీక్ష పూర్తి చేసుకుని మంగళవారం ఇరుముడి ధరించి శబరిమలైకు వెళ్ళారు. అయ్యప్పల ఇరుముడి మహోత్సవం గుర్రం నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పను భక్తితో కొలుస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమం సందర్భంగా మలినాధ మహానాగ శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుర్ర పాపారావు గురుస్వామి, అయ్యప్పలు నంటూరి నర్సింహారావు, బోయినపల్లి ముఖేష్, పర్సగాని గోపి, ఎర్రంశెట్టి రవి, గరపాకుల గోపి, బాలు, గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, ఉప సర్పంచ్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బోయిన శేఖర్‌బాబు, పోలెబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఐఎల్‌ఏ శిక్షణ



**బోనకల్, జనవరి 10, ప్రభాతవార్త :** బోనకల్ సెక్టార్‌లోని అంగన్వాడీ టీచర్లకు ఐఎల్ఏ శిక్షణలో భాగంగా శిక్షణ కార్యక్రమాలు మంగళవారం రావినూతల రైతు వేదికనందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో వీరభద్రమ్మ పలు 13,14 మాడ్యూల్స్ గురించి వివరించారు. బలహీనంగా ఉన్న పిల్లలకు పోషకాహారాన్ని అందించాలన్నారు. అదే విధంగా బిడ్డ ఆరోగ్యం వేగంగా క్షీణించినప్పుడు వారిలో పోషకలోపాలు ఉన్నట్లు గుర్తించి గృహ సందర్శన కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులకు పోషక ఆహారం గురించి వివరించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలన్ని ఆన్‌లైన్ పారదర్శకంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## యూనియన్ 1535 క్యాలెండర్ ఆవిష్కరణ

**కామేపల్లి, జనవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ఎన్‌పీడీసీఎల్ కంపెనీ క్యాలెండర్‌ను ఎన్‌పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ గోపాల్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్‌పీఇయు -1535 యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎ వజీర్, డి.రాధాకృష్ణ, ఎన్‌పీడీసిఎల్ కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్‌పీడీసిఎల్ గౌరవాధ్యక్షులు మూర్తి, ముడిక శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి ఎస్‌వివి ప్రసాద్, కంపెనీ నాయకులు అమీరుద్దీన్, టీఎస్ జీఇఎన్‌సీవో ప్రధాన కార్యదర్శి జి.కుమారస్వామి, ఉపాధ్యక్షులు అబ్దుల్‌తఖీ, అదనపు కార్యదర్శి శ్రీధర్, ఎన్‌పీడీసీఎల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్‌ఆర్ వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి 1535 యూనియన్ డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.గోపాల్‌రావు మాట్లాడుతూ.... సమస్యలను సీఎండి డి.ప్రభాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.




## సీఎం పర్యటనను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:**



ఈ నెల 12వ తేదీన సీఎం కేసీఆర్ పాల్వంచ పర్యటనను జయప్రదం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహజంచారు. పాల్వంచ కేఎస్పీ రోడ్‌లో మొదలై నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్, కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఏరియా, మార్కెట్ ఏరియాలో ర్యాలీ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ జిందాబాద్, సీఎం కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్కే ఆచార్యులు, బరపటి వాసుదేవరావు, మడివి సరస్వతి, మార్గం గురవయ్య, మహిపతి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుపై ప్రత్యేక సమావేశం

**సుజాతనగర్, జనవరి 10 - ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కంటివెలుగు రెండో విడత కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభించబడుతున్న సందర్భంగా మండల స్థాయి ప్రజాప్రతినిధులకు మండల స్థాయి అధికారులకు సుజాతనగర్ మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు గ్రామాల కార్యదర్శులకు, ఇతర అధికారులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో వెంకటలక్ష్మి, డాక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**ములకలపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగను పుర్కరించుకొని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఇర్ప ప్రసాద్,ఎడమ రమేష్,ఇర్ప రవిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోగల పాతగంగారం గ్రామ పంచాయితీలో కొమరం భీం,సోయం గంగులు జ్ఞాపకార్థంతో ఈ నెల 12 నుండి 14వ తేదిలల్లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ పోటీలలో మొదటి బహుమతి పదివేల నూట పదహారు రుపాయలు,ద్వితీయ బహుమతి ఆరువేల నూటపదహారు రుపాయలు తృతీయ బహుమతి నాలుగు వేల నూటపదహారు,నాల్గో బహుమతి రెండు వేల నూట పదహారు రుపాయల విలువగల బహుమతులు ఇవ్వబడునని కమీటి సభ్యులు తెలిపారు.వ ండలంలోని క్రీడాకారులు పాల్గోని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

**- కాలినపోయిన 10 క్వింటాల పత్తి**

**ములకలపల్లి జనవరి 10 ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు పూరిల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన మండల పరిధిలోని పాతగుండాలపాడు పంచాయితీ,చలమన్ననగర్ గ్రామంలో చోటుచే సుకుంది.స్థానికులు తెలిపి వివరాలిలా ఉన్నాయి.చలమన్ననగర్ గ్రామా నికి చెందిన మడివి ముకేష్ తండ్రి గంగయ్యకు సంబందించిన పూరిపాక. వ్యవసాయ నిమిత్తం పంట భుమిలో ఏర్పాటు చేసుకున్న పూరిపాక ప్రమాదవశాత్తు కాలిపోయింది.అందులో ఉన్నా వ్యవసాయ పని ముట్లు , దుక్కిదున్నే మిషన్, 10 క్వింటాల పత్తి,50కేజీల మొక్క జోన్నలు, క్వింటా బియ్యం,వంటసామాన్లు, బట్టలు పూర్తిగా కాలిపోయయని తెలిపారు.

## ధన్వంతరిలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**సుజాతనగర్, జనవరి 10 - ప్రభాతవార్త:**



మండలంలోని ధన్వంతరి ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగానిర్వహజంచారు. కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, ఎంబీఏ కాలేజీ ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, అధ్యాపకులు ప్రకాష్, విజయ్, మధుచరణ్, శిరీష, శ్యాం, మోహన్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, జనవరి 10 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి మండలంలోని సాయినగర్‌కు చెందిన గొల్ల చందరావు అనే ఎల్ఐసీ ఏజెంట్ తన బైక్‌పై వస్తూ లారీ కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## కోయగూడెం గ్రామానికి న్యాయం చేయాలి

**సుజాతనగర్, జనవరి 10 - ప్రభాతవార్త:**

మండలంలోని మాజీ ఎమ్మెల్యే కంగల బుచ్చయ్య సొంత గ్రామమైన కోయగూడెంపై అధికారులు వివక్షత చూపుతున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మండలంలోని బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామమైన కోయగూడెం ఆదివాసీ గ్రామంపైన ఉన్నతాధికారులు, రైల్వే అధికారులు వివక్షత చూపుతున్నారని టీఏజీఎస్ జిల్లా అధ్యక్షుడు వజ్జా సురేష్ అన్నారు. కోయగూడెం గ్రామంలో నిర్మించిన రైల్వే స్టేషన్‌కు సర్వారం పేరును తొలగించి కోయగూడెం రైల్వే స్టేషన్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూతి రామకృష్ణ, బండ శ్రీను, కంగల రామకోటి, ఈసం పెద్దరాములు, అప్పారావు, సోలం బక్కయ్య, వజ్జా వీరభద్రం, శ్రీను, లక్ష్మణ్, పూర్ణచందర్‌లు పాల్గొన్నారు.




# నిధులు దుర్వినియోగం వంకతో శ్రీకాంత్ జీవితాన్ని చిత్రహింసలు చేస్తున్న సీఈవోలు

**- కలెక్టర్లను సైతం పక్కదోవ పట్టిస్తున్న సీఈవోలు**

**- రేపు సీఎంను కలవనున్న శ్రీకాంత్**

**చండ్రుగొండ, జనవరి 10 - ప్రభాతవార్త:**

నీతి నిజాయితీకి మారుపేరుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఎం.శ్రీకాంత్ తను ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దానికి తగిన న్యాయం చేస్తున్నాడు అనడానికి తనపై తప్పుడు ఆరోపణలు చేసి సంవత్సరాల తరబడి వేదింపులకు గురి చేస్తు పై అధికారులకు తలవంచకుండా పోరాటం చేస్తున్న ఓ సామాన్య ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా తను పదోన్నతి ఉద్యోగం సాధించేందుకు తనపై ఉన్నతస్థాయి అధికారులు అక్రమ కార్యాచరణ మోపి తన పదోన్నతి ఉద్యోగం సాధించేందుకు ఆఖరికి మీడియాని ఆశ్రయించి తన గోడును వెళ్లబోసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీకాంత్ తమకు కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్న అన్యాయంపై మంగళవారం వార్త రిపోర్టర్ ముందు తమ గోడు వెళ్లబోస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... ఇల్లెందులో పోస్టింగ్ ఉన్నా డిప్యుటేషన్‌పై చండ్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఇల్లెందులో ఎఫ్ఏసీగా 2016లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడ ఎంపీడీవో పదవీ విరమణ పొందడంతో పూర్తి బాధ్యతలు శ్రీకాంత్ చేపట్టడం. ఆ క్రమంలో అదే కార్యాలయం ఆనుకొని రోడ్డు వెంట ఉన్న 20 కుంటల ప్రభుత్వ స్థలంలో కొంత అన్యాక్రాంతం అయినందున సర్వే చేయడంతో సర్వేలో 16 కుంటలు మాత్రమే ఉండటం, మిగిలిన నాలుగు కుంటలు అన్యాక్రాంతం అయినట్లు అప్పటి సీఈవోలకు, కలెక్టర్లకు నివేదికలు తయారు చేసి ఇవ్వడంతో దాన్ని మనసలో పెట్టుకొని కొన్ని సంవత్సరాలతో పాటు 14 ఇంక్రిమెంట్‌లు రెండు పీఆర్‌సీలు ఆపినారు. అప్పటి పంచాయతీరాజ్ కమిషనర్ నీతికుమార్ ప్రసాద్ సీఆర్‌పీ ఆదేశాల మేరకు 36 గంటల్లో శ్రీకాంత్ సమస్యను సెటిల్ చేయాలని జారీ చేయడంతో శ్రీకాంత్ జీతం మొత్తం అందజేశారు. అప్పుడు ఉన్న సీఈవోలు అక్రమ కార్యాచరణ వల్ల నాలుగు సంవత్సరాలుగా 20 20 పీఆర్‌సీ కూడా లేకుండా పాత జీతాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు.



**- శ్రీకాంత్‌పై తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు**

2018 గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగిన క్రమంలో అప్పుడు ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీకాంత్ రూ. 1.92 లక్షలు దుర్వినియోగానికి పాల్పడినట్లు తప్పుడు ఆరోపణలు చేసి 16.7.2019న శ్రీకాంత్‌పై చేసిన ఎఫ్ఐఆర్‌పై ఎలాంటి ఆరోపణ కాలేదు. తద్వారా ఎంపీడీవో జాఫర్‌ఖాన్ ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్ 142/2019 తప్పుడు ఎఫ్ఐఆర్‌గా ధృవీకరించి ఇది ఉద్దేశపూర్వకంగా చేసినట్లు తేలింది. ఈ విచారణ నివేదికను అనుసరించి 2020లో అక్టోబర్‌లో ఆనాటి సీఈవో మధుసూధన్‌రాజు, శ్రీకాంత్‌పై ఎలాంటి ఎలిగేషన్ లేవు అంటూ ఏసీఆర్ఎస్‌ను సీపీఆర్‌కు పంపించారు. దానికి అనుగుణంగా కమిషనర్‌కు సీఈవో ఇచ్చిన రిపోర్టు ఆధారంగా శ్రీకాంత్‌ను ఎంపీడీవోగా 21.12.2020న ఉత్తర్వులు జారీ చేస్తూ జిల్లాకు కేటాయించారు. కానీ పాత సీఈవో మధుసూధన్‌రాజు వారి ఏసీఆర్స్ నివేదిక ఆధారంగా సీపీఆర్ ఇచ్చిన పదోన్నతిని సంబంధిత ప్రభుత్వ నిబంధనల వ్యతిరేకిస్తూ డిప్యూటీ సీఈవో, విచారణ అధికారి రిపోర్టునరు 8.6.2020న సమర్పించిన దాన్ని కూడా వ్యతిరేకిస్తూ సీసీఏ 1991 నిబంధనల ప్రకారం పేరెంట్ డిపార్ట్‌మెంట్ అధికారి విచారణ నివేదికను మార్చే అధికారం ఎవరికీ లేదు. అయినా మన విచారణను మనమే తప్పు పట్టడంలో ఆంతర్యం అర్థం వారే చెప్పాలి. అయినను తప్పుడు నివేదికను ఆనాటి జిల్లా కలెక్టర్ ద్వారా సీపీఆర్‌కు పంపి శ్రీకాంత్ ఎంపీడీవో పదోన్నతిని తిరస్కరించారు. తద్వారా పాత సీఈవోను పంచాయతీరాజ్ కమిషనర్‌ను, విచారణ అధికారిని కించపర్చినట్లుగా భావించబడుతుంది. ఇంకా ఆనాటి ఎంపీడీవో జాఫర్‌ఖాన్ ఎఫ్ఐఆర్ 142/2019 తేదీ 5.10.2019న ఇల్లెందు పోలీస్‌కు ఇచ్చింది. అదే కాపీని సీఈవో జెడ్పీ భద్రాద్రికి ఇచ్చిన లెటర్స్‌ను ఎందుకు పరిగణలోకి రాలేదో పైగా పోలీస్‌ను శ్రీకాంత్ ఇంటికి పంపించి పలుమార్లు ఆయన భార్యా, ఇద్దరు ఆడపిల్లలను భయభ్రాంతులకు గురి చేశారుర. ఇంకా జీతం సరిగా ఇవ్వకుండా దుర్భరమైన పరిస్థితి కల్పించారు. ఇదిలా ఉండగా రేపు తమ గోడును సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం కలెక్టరేట్‌లో తన నివేదికను సమర్పించినట్లు శ్రీకాంత్ తెలిపారు. సీఎంను కలిసేందుకు అవకాశం ఉంటే కలిసి ఆయన గోడును తెలియజేసుకుంటానని అధికారులు నిబంధనలు తెలిసీ తెలియకుండా సెక్షన్ సిబ్బంది పర్యవేక్షకుల లోపభుయిష్ట ఫైళ్ల ఆమోదం నాకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఓ సామాన్య ఉద్యోగి పరిణతితో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తే ఉనికి కోసం ఇంత యుద్ధ చేయాల్సి రావడం, గతంలో కూడా నిరసన సత్యాగ్రహం 2006 నవంబర్‌లో చేయాల్సిన దుస్థితి కలగడం ఎంతో దయనీయంగా ఉందని శ్రీకాంత్ మీడియా దగ్గర వాపోయారు. కనీసం సీఎం అయినా స్పందించి శ్రీకాంత్ సమస్యను పరిష్కరించి తనను చిత్రహింసలు పాలు చేసిన అధజకారులపై చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# వెంకటేశ్వర హిల్స్ కాలనీ వాసుల గోడు వినేదెవరు

- తాగునీటికి కటకట లాడుతున్న ప్రజలు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:*
పట్టణ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వెంకటేశ్వరహిల్స్ కాలనీలో గడిచిన రెండేళ్లుగా స్థానికులు తాగునీటి కోసం కటకటలాడుతున్నారు. అయినా వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వనమా తరచుగా తాను పుట్టిన గడ్డగా చెప్పుకునే పాల్వంచ పట్టణంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఓ మారు మంత్రిగా పనిచేసినా స్థానికుల కనీస సౌకర్యాలు తీర్చలేకపోతున్నారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలుగా మంచినీరు రాకున్నా నెలనెలా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. మంచినీరు కోసం కాలనీ వాసుల పరిస్థితి శీతాకాలంలోనే ఇలా ఉంటే రానున్న వేసవిలో వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందనిఅన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వారి వెతలు తీర్చాలని, లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్లపుడి ప్రవీణ్‌కుమార్, కోలా మల్లిక, కేతిని కుమారి, మునారి రాణి, కోటయ్య, విమల పాల్గొన్నారు.




## కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*చంద్రుగొండ, జనవరి 10 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి అన్నారు. చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ మీటింగ్‌ను డాక్టర్ కనకం తనుజ అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, సెక్రటరీలు అదే విధంగా ఆరోగ్య సిబ్బంది సమ్మయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి సత్యం, సెక్రటరీలు, ఆరోగ్య సిబ్బంది ఇమాం, కిరణ్, శ్రీనివాస్, డీఈవో ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలు వెంటనే ఇప్పించాలి

- బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



ఈ నెల 12వ తేదీన జిల్లాకు వస్తున్న సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలు వెంటనే ఇప్పించాలని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ అన్నారు. సత్తుపల్లి, మెయిన్ ఆస్పత్రి, హెడ్డాఫీస్‌లో వేజ్‌బోర్డు విజయోత్సవ ద్వారసభల్లో ఆయన మాట్లాడుతూ... బీఎంఎస్ ఆధ్వర్యంలో 11వ వేతన ఒప్పందంలో కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో బీఎంఎస్ ఘన విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. 19 శాతం బెనిఫిట్ సాధించిన విషయాన్ని సవివరంగా వివరించారు. బొగ్గు బ్లాక్‌ల వేలంపాటను ప్రైవేటీకరణ పేరుతో దుష్ప్రచారం చేస్తూ కార్మికులను మోసం చేస్తున్న టీబీజీకేఎస్ తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో రవి, పవన్‌కుమార్, సంగం చందర్, మొగిలిపాక రవి, వినయ్, శ్రవణ్, ప్రవీణ్, అల్లి ప్రకాష్, సింగారి శ్రీనివాస్, నర్సన్న, ఉదయ్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీపీ కుటుంబం

*చుంచుపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*



తిరుమల తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీపీ బాదావత్ శాంతి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి తిరుగుప్రయాణమయ్యారు.

## అటవీ నర్సరీలను తనిఖీ చేసిన ఎఫ్‌డీవో

*జూలూరుపాడు, జనవరి 10 - ప్రభాతవార్త:*



సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం ఎఫ్‌డీవో అప్పయ్య జూలూరుపాడు రేంజ్‌లో పర్యటించారు. జూలూరుపాడు, వినోభానగర్ నర్సరీలను, వినోభానగర్, రాజారావుపేట ప్లాంటేషన్‌లను తనిఖీ చరేశారు. సరేనఉవ నంబర్ 250లో 60 ఎకరాల భూమి సీఏ కింద ఇచ్చే ప్రాంతాన్ని పరిశీలించారు. నర్సరీల అభివృద్ధి పనులపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వోలు లక్ష్మీనర్సు, ధనలక్ష్మీ, ఎఫ్ఎస్‌వోలు మల్లయ్య, సలీం, ఎఫ్‌బీవోలు కిషన్,నరసింహారావు, రవి, రేఖ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ సముదాయాన్ని పరిశీలించిన జెడ్పీచైర్మన్



*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*
ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్న నూతన కలెక్టరేట్ సముదాయాన్ని కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య మంగళవారం పరిశీలించారు. కలెక్టరేట్ అంతా తిరిగి పనులను పరిశీలించారు. ఆయన వెంట జెడ్పీటీసీ దుమ్ముగూడెం సీతక్క, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఆళ్లపలిలన జెడ్పీటీసీ హనుమంతరావు, జెడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మీ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ రంగప్రసాద్, మైనార్టీ అధికారి సంజీవరావు, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆర్అండ్‌బీ తిరుమలరెడ్డి, ఈఈ భీమ్లా, తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడిగా రెడ్డిమళ్ల

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*
జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడిగా రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షుడిగా పితాని సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి తూముల శ్రీనివాస్, కొల్లు పద్మ, కురిమెళ్ల శంకర్, కొమరవెల్లి రవీందర్, కేశగాని శంకర్‌రావు, బాలసాని లక్ష్మీనారాయణ, మచ్చా శ్రీనివాసరావు, బరపటి వాసుదేవరావు, కొత్వాల శ్రీనివాసరావు, మల్లెల రామనాథం, లక్కినేని సురేందర్, మండె వీరహన్మంతరావులను ఎన్నుకున్నారు.



## బొడ్రాయి నిర్మాణానికి పొంగులేటి

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*



మండలంలోని తెలగరామవరం గ్రామంలో శ్రీరాములవారి గుడి, ఊరి బొడ్రాయి నిర్మాణ పూజా కార్యక్రమాలకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన తరపున రూ.51,116లు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి, ఆళ్ల మురళి, చీకటి కార్తీక్, మైనార్టీ నాయకులు గౌస్‌భాయ్, సర్పంచ్‌లు బండ వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఆయూబ్‌ఖాన్, కల్లూరి సంపత్‌లు పాల్గొన్నారు.



## ప్రతిభ కనపర్చిన శ్రీచైతన్య విద్యార్థులు

*పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌వో పరీక్షల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపర్చి అత్యధికంగా 73 మంది సెలక్షన్స్ సాధించి రెండవ లెవల్‌కు చేరుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ఉపాధ్యాయులు అభినందించారు. సెలక్షన్స్ సాధించిన వారిని చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావులు ప్రత్యేకంగా అభినందించారు.

# బీఆర్ఎస్ ఓ దుర్మార్గమైన పార్టీ

## -ప్రభుత్వ విప్ రేగా నియోజక వర్గానికి చేసింది శూన్యం



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10:** ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైన ఇంతటి దుర్మార్గమైన రాజకీయ పార్టీ మరొకదాన్ని ఇప్పటి వరకు రాజకీయ జీవితంలో చూడలేదని బీఆర్ఎస్ పార్టీపై పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మీయ సమ్మేళనం పేరిట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు కేంద్రంగా తొగ్గూడెం గ్రామం వద్ద నిర్వహించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైన్యం సమావేశం నిర్వహించింది. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుపై అధికార బీఆర్ఎస్ పార్టీపై మాజీ శాసన సభ్యులు మండిపడ్డారు. గడిచిన నాలుగేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈ ప్రాంతానికి చేసింది శూన్యం అని ఆరోపించారు. తన హయాంలో తాను తీసుకువచ్చిన నాలుగు వందల కోట్ల రూపాయల నిధులకు కొబ్బరి కాయలు కొట్టడం తప్ప ఆయన చేసింది ఏమీ లేదన్నారు. విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాలు చేసిన తాను ఈ ప్రాంత సమస్యల పట్ల ఉన్న అవగాహనతో మారుమూల ప్రాంతమైన మణుగూరుకు అనేక విద్యాసంస్థలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించానన్నారు. డిగ్రీ , ఐటీఐ కళాశాలలు, ఫైర్ స్టేషన్‌లతోపాటు 100 పడకల ఆసుపత్రి వంటి పలు ప్రధాన సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉన్నానన్నారు. సోషల్ మీడియాను నమ్ముకుని అర్ధరాత్రి, అపరాత్రి అని లేకుండా ఇష్టం వచ్చినట్లు తనపై, శీనన్నపై ప్రభుత్వ విప్ రేగా పెడుతున్న పోస్టులు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. డబ్బా సోషల్ మీడియాలో బ్యాండ్ మేళ్లం బ్యాన్‌తో గొప్పలు చెప్పుకుంటూ పోస్టులు పెడుతున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు మతి స్థిమితం లేదన్నారు. పొంగులేటిని చూసిన, తనను చూసిన, బ్రహ్మన్నను చూసిన విప్ రేగాకు నిద్ర పట్టడం లేదన్నారు. నాలుగేళ్లలో రేగా కాంతారావు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి అల్లా భూ కబ్జాలు చేయడం, బిల్డింగ్‌లమీద బిల్డింగులు కట్టుకోవడం, సామాన్యులను దోచుకోవడం దాచుకోవడంలోనే కనబడుతుందన్నారు. తనకు ముందు, తన తరువాత వచ్చిన వారు ఎవరూ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే రేగా కాంతారావుపై విరుచుకుపడ్డారు. రేగా అవినీతిపై గుట్ట మల్లారం వేదికగా విలేకరుల సమావేశం నిర్వహించి తాను విసిరిన సవాల్‌కు నేటి వరకు సమాధానం చెప్పలేకపోయారన్నారు. ఇప్పుడు కూడా అదే సవాల్‌కు తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దమ్ముంటే తనతో తిరగాలని, తాను చేసిన అభివృద్ధి ప్రభుత్వ విప్, పినపాక రేగా కాంతారావు చేసిన అభివృద్ధి ప్రజాక్షేత్రంలోనే తేలుతుందన్నారు. తన ఆరోపణలను ఖండించాలంటే విలేకరుల సమావేశం పెట్టి సాహసం కూడా ప్రభుత్వ విప్ రేగాకు లేదన్నారు. కేవలం సోషల్ మీడియాను నమ్ముకుని తమపై ఇష్టం వచ్చిన రీతిలో పేలడం సరికాదన్నారు. టీఆర్ఎస్ కండువా కప్పుకోవడానికి ముందు తనను వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కూడా కూర్చోకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టారని, శీనన్న వదిలి రావాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారని అధినాయకత్వంపై ఆరోపణలు గుప్పించారు. ఇచ్చిన హామీకి కట్టుబడకుండా పార్టీలోకి మారిన నాటి నుండి శీనన్నను, ఆయన సైన్యాన్ని పార్టీ అధినాయకత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, సింగరేణి ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలకు గుర్తు వచ్చిన శీనన్నకు పార్టీఇచ్చిన ప్రాధాన్యత శూన్యం అన్నారు. అవమానాలు భరిస్తూ ఇంకా పార్టీలో కొనసాగాలా అంటూ కార్యకర్తలను ఆయన ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో శీనన్న సైన్యం బీఆర్ఎస్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది

**నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కేంద్ర సహకారశాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ వెల్లడించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుపుతోందని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి గ్రామం వద్ద ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి,కేంద్ర సహకారశాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మకు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గువ్వలగూడెం గ్రామం వద్ద విలేకరులతో కేంద్ర సహకారశాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తాను రెండవసారి పర్యటనకు వచ్చానని ఆయన చెప్పారు. గతంలో గువ్వలగూడెం వద్ద జాతీయ రహదారి పనులను పరిశీలించేందుకు తాను వచ్చినప్పుడు గ్రామస్తులు అండర్ పాస్ బ్రిడ్జి మంజూర్ చేయాలని కోరారని, వారి అభ్యర్ధన మేరకు సంభందిత మంత్రితో మాట్లాడి అండర్ పాస్ బ్రిడ్జి మంజూర్ చేయించానని ఆయన చెప్పారు. బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.కే.షరీఫుద్దీన్, బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణశ్యామ్ రాథోడ్, బిజెపి నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, గోపి, మన్నె రాధాకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు భుట్టధాఖలు

## బోరువేసారు...మోటారు అమర్చడం మరిచారు

## నాల్గు నెలలుగా అపర్షిక్రుతంగా జగన్నాధపురం తాగు నీటి సమస్య..

## తాగునీటి కోసం అల్లాడుతున్న కాలనివాసులు



(ఫైల్)

**ములకలపల్లి,జనవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జగన్నాధపురం ప్రధాన సెంటర్‌లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకున్నది.తాగునీటి కోసం అక్కడి వారు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రధాన సెంటర్ పరిధిలోని సుమారు రెండు వందల ఇండ్లకు గతంలో గ్రామంలోని సాయిబాబ గుడి దగ్గర ఉన్న పంచాయితీ వారి డైరెక్ట్ పంపింగ్ సిస్టమ్ ద్వార తాగునీరు సరఫరా జరిగేది. నాల్గునెలల క్రిందట ఆ బోరు పూడుకు పోవడంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది.దీంతో కాలనివాసులు పలుదఫాలుగా ఆందోళనలు చేపట్టారు.అయినా స్థానిక అధికారులు స్పందించకపోవడంలో గత్యంతరంలేని పరిస్థితులలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మండల పర్యటనకు వచ్చిన సందర్భంలో కాలనివాసులు ప్రధాన రాహదారిపై బైటాయించి ఆందోళనకు దిగారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మెచ్చా ఇక్కడ నెలకున్న తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలకు మొక్కుబడిగా స్పందించిన సంబంధితశాఖ అధికారులు పాడైన బోరు ప్రక్కన మరో బోరు వేసి చేతులు దులుపుకున్నారు. బోరుకు మోటారు అమర్చడం మరిచిపోవడంతో అక్కడ నెలకున్న తాగునీటి సమస్య అప్పటినుండి ఇప్పటివరకు అపరిష్కృతంగా మిగిలిపోయింది. దీంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో కాలని వాసులు అరకొరగా వచ్చే మిషన్ భగీరథ నిటిపై ఆధారపడుతున్నారు.గేటువాల్ దగ్గర కలుషితమై వస్తున్న మిషన్ భగీరథ నీరు వినియోగించడం వలన తరుచూ అనారోగ్య సమస్యల భారినపడుతున్నామని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే నే స్వయంగా సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించి, నాల్గునెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సమస్య సరిష్కారం కాకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గారు గ్రామంలో నెలకున్న తాగునీటి ఎద్దడిపై మరోసారి దృష్టిసారించి సమస్య సరిష్కరించాలని కాలనివాసులు వేడుకుంటున్నారు.



# వాసవిక్లబ్ సారపాక గ్రేటర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సారపాక, ప్రభాతవార్త :** వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వనిత సారపాక వారి ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ, పిల్లలకు ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్ సారపాక ఆచార్య స్కూల్ సమీపంలో నిర్వహించారు. సంక్రాంతి థీమ్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో హరిదాసు, గోదాదేవి అమ్మవారు అదేవిధంగా ట్రెడిషనల్ డ్రెస్సులలో పిల్లలు అలరించి ప్రోగ్రాంలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సంతూర్ వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్‌లో పాల్గొన్న చిన్నారులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, సంకా నర్మదా, వారి టీమ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ బహుమతి మిక్సీ, హాట్ వాటర్ కెటిల్, రెండవ బహుమతి ఐదు లీటర్ల ప్రెషర్ కుక్కర్, హాట్ వాటర్ కెటిల్, మూడో బహుమతి రెండు లీటర్ల కుక్కర్, కెటిల్, పాల్గొన్న ప్రతి ఒక్కరికి భద్రాచలం మయూరి జ్యూయలరి వారు అందించిన బ్యాగు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కంచర్ల వీరభద్రరావు, కేతేపల్లి భవాని కార్యదర్శులు బచ్చు సతీష్, పచ్చిపులుసు లక్ష్మీతేజ, కోశాధికారులు కేదారిశెట్టి వెంకటనాగసోమేశ్వరరావు, కంటాల సింధు, జిల్లా సహాయ కార్యదర్శులు కేతేపల్లి ప్రవీణ్, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, భూమా వెంకట చంద్రశేఖర్, పచ్చిపులుసు లలితకుమారి, గుబ్బా జ్యోతి, భూమా వెంకట నాగలక్ష్మి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రెజొనెన్స్ ఇన్నోలో రంగవల్లులు బోగి మంటలు

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 10, ప్రభాతవార్త :**

స్దానిక వీడీయోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్నో పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు. రంగవల్లులతో, గోడి మండలతో తెలుగు వారు జరుపుకునే సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. రెజొనెన్స్ ఇన్నో పాఠశాల చిన్నారులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ.... కొత్త వంటలతో తెలుగుతనాన్ని గుర్తుకు తెచ్చే ఈ పండుగ 3రోజులు నిర్వహించుకుంటామని,



భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలు మన పండుగల పట్ల విద్యార్థులతో ఇష్టాన్ని, గౌరవాన్ని పెంపొందించటానికి ఇటువంటి వేడుకల తను నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠవాల ప్రాంగణ మంతా రంగు రంగుల రగవల్లికలతో అందంగా తీర్చిదిద్దారు.





ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి వరద ముంపు బాధితులపై అటవీ శాఖ సిబ్బంది దౌర్జన్యం తగదు

**-సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసీ మణుగూరు, భద్రాచలం సబ్‌డివిజన్ కమిటీ**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

జనవరి 10న ఉదయం 9 గంటల నుండి గోదావరి వరద ముంపు బాధితులపై ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యానికి పాల్పడ్డారని, 150 రోజులుగా 300 మంది వరద బాధితులు శాంతియుతంగా నిరవధిక నిరసన దీక్షను చేపడుతుండగా అటవీ సిబ్బందికి నిరసనకారులకు మధ్య ఎలాంటి వివాదం లేకపోయినా రోడ్డు ప్రక్కన ఆర్‌అండ్‌బి ప్రభుత్వ స్థలములో 300 మంది ఆదివాసీలు గుడారాలు ఏర్పాటు చేసుకుని నిరవధిక నిరసన దీక్ష చేపడుతుండగా ఈ దీక్ష శిబిరాన్ని అటవీ సిబ్బంది ధ్వంసం చేశారని -సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమొక్రసీ మణుగూరు, భద్రాచలం సబ్‌డివిజన్ కమిటీ అన్నారు. నివాస స్థలం చూపించమని తహసిల్దార్, కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతున్నారని, గోదావరి ముంపు బాధితులతోపాటు నిరుపేద ఆదివాసీ, దళితులకు కూడా గృహ వసతి కల్పించమని కోరుతున్నామని, పినపాక, భద్రాచలం నియోజకవర్గం పరిధిలో దాదాపు 25వేల కుటుంబాలు గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారని, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ



మద్దతుతో నిరుపేదలు పోరాట కమిటీని ఏర్పాటు చేసుకొని శాంతియుతంగా పోరాడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి హామీని నెరవేర్చమని చేస్తున్న పోరాటం అని అన్నారు. ఆదివాసీలపై అటవీ సిబ్బంది దౌర్జన్యానికి పాల్పడటం పూర్తిగా చట్ట వ్యతిరేకంమని, వీరు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అటవీ సిబ్బంది దాడిలో వాసం భద్రమ్మ, కురసం భద్రమ్మ అనే ఆదివాసీ మహిళలు తీవ్రంగా గాయపడ్డారని, అటవీ మహిళా సిబ్బంది వీరిపై పిడిగుద్దులు గుద్దుతూ, బూట్లతో కిందపడేసి తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెను గులాటలో అనేక మంది ఆదివాసీ మహిళలను గాయపరచడం వలన సొమ్మసిల్లి పడిపోయారని అన్నారు. 2022 జులై 17న భద్రాచలం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుటకు స్థానిక పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు తగిన కృషి చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన 1700 కోట్లతో గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేసారు. అటవీ సిబ్బందిని అదుపులో పెట్టాలని, లేని యెడల జరగబోయే పరిణామలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, గోదావరి వరద ముంపు బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు ఎట్టి లక్ష్మణ్, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ నాయకులు కొండపనేని కృష్ణయ్య, ముత్యాల సత్యనారాయణ, పోరాట కమిటీ నాయకులు కొమరం సుజాత, కొమరం భద్రమ్మ, సున్నం భూలక్ష్మి, గజ్జల అలివేలు, పర్సిక రమణ, చిడుం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా భద్రాద్రి రామయ్య రాపత్తోత్సవం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంత ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్స వాలలో భాగంగా రాపత్తు ఉత్సవం మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురుషోత్తపట్నంలో గల దమ్మక్క మండపం వద్ద వైభవోపేతంగా జరిగింది. శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంలో పురుషోత్తపట్నం తీసుకుని వెళ్ళారు. పురుషోత్తపట్నం చేరుకోగానే మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా పేలుళ్ళ మధ్య అత్యంత



ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది.






# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అర్జేసీ కృష్ణ

**ఖమ్మం,జనవరి 10, ప్రభాతవార్త :**

నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం తారకరామ ఆటోనగర్ కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, స్దానిక బైపాస్ రోడ్ ప్రాంతంలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన క్యాలెండర్‌లను సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సంరద్భంగా కృష్ణ మాట్లాడుతూ..... ఇటువంటి కార్యక్రమాలతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సంఘం బాధ్యులను అభినందిచారు. సంఘం బాధ్యులు మహాంకాళి మల్లిఖార్జునరావు, కేసగాని రవి, పబ్బు భాస్కర్, కొనకంచి శ్యాంసుందర్‌రెడ్డి, గంగవరపు శ్రీనివాస్‌రావు, ఎస్‌కె పాషా, పాలెపు ఆదినారాయణ, ముల్లంగి నాగరాజు, పగడం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని మహిళల కళాశాలలో సంక్రాంతి సంబురాలు

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 10, ప్రభాతవార్త :**



ప్రియదర్శిని మహిళల యంత్ర కళాశాలలో మగళవారం అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముగ్గుల, మోహం, సాంప్రదాయ దుస్తులతో ఫ్యాసన్ షో పోటీలలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన సాంప్రదాయాలను మాత్రం మర్చిపోకూడదని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులకు కళావాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ బి గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యా పకులు, సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి స్మార్ట్ మొబైల్ షాపు ప్రారంబోత్సవం

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 10, ప్రభాతవార్త :**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 37వ డివిజన్ పాత మున్సిపాలిటీ రోడ్డు నందు నాగరాజు యాదవ్, ప్రవీణ్కుమార్‌లచే నూతనంగా ఏర్పాటు చేసిన బి స్మార్ట్ మొబైల్ షాపును ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం ప్రారంభించారు. ఉప మేయర్ ఫాతిమా జోహర ముక్తార్ , బీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు. ప్రముఖ అన్ని రకాల మొబైల్ ఫోను అందుబాటులో ధరలలో ఉంటా యని ప్రొపైటర్ తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు ఆదరించాలని కోరారు.

# రేపు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణం చర్ల రోడ్డులో గల మార్కెడ్‌యార్డ్ నందు ఐఎస్‌వో గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక, సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఈ నెల 12వ తేదీన అనగా గురువారం నిర్వహించనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు లలిత చిట్టే ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదవకాశాన్ని భద్రాచలం పట్టణ ప్రాంతంలోని మహిళలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముగ్గు పిండి, రంగులు, ఎవరికి వారే తెచ్చుకోవాలని అన్నారు. ముగ్గుల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేయనున్నారని, పాల్గొన్న వారికి ప్రోత్సహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.




## అగ్నిబాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థికసాయం

అశ్వాపురం,జనవరి10,ప్రభాతవార్త.



మండలపరిధిలోని ఎలకలగూడెంలో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కలేటి నాగేశ్వరరావు పూరిల్లు దగ్ధం కావడంతో కుటుంబీకులు నిరాశ్రయులైనారు.ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అగ్నిబాధిత కుటుంబాన్ని పరామర్శించి,10వేల రూపాయల నగదు,50కిలోల బియ య్యం అందజేశారు.ఈ కార య్క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి,నేలపట్ల సత్యనారాయణరెడ్డి,ఐతం సత్యనారాయణ, దావా వీరస్వామి,గొందిగూడెం ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, పార్టీ మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ,మైనారిటీ మండల అధ్యక్షులు ఎస్‌కే నయీమ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గొర్రెము చ్చు వెంకటరమణ,ముత్యాల నర్సింహారావు,పిట్టా శ్రీను, ఈసంపల్లి పున్నారావు,జూపెల్లి కిరణ్,కరకాపల్లి డేవిడ్,సోషల్ మీడియా మండల ప్రచార కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి

పరకాల, జనవరి 10, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల స్థాయి హత్‌సేహాత్ జోడ్ అభియాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ఉద్దేశంను ప్రజలకు వివరించాలన్నారు. రాహుల్ యాత్ర మాదిరిగానే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 26న చేపట్టే పాదయాత్ర ప్రతిష్టాత్మకంగా ఉండాలని, పాదయాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికులాగా పనిచేసి కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేసి, నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలను అరికట్టడానికి కఠినమైన చట్టం తీసుకొస్తామని తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ కొలపాక అర్జున్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలీనాయకులు, చందుపట్ల రాజిరెడ్డి, రాజేశ్వరరావు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ వాలీబాల్ టోర్నీ విజయవంతం

పినపాక ప్రభాతవార్త:

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నీ విజయవంతంగా ముగిసింది. మొదటి బహుమతిని గెలుచుకున్న మల్లారం టీం క్రీడాకారులకు మండల జడ్పిటీసీ దాట్ల సుభద్రాదేవి, వాసుబాబు రూ.20,116 ప్రైజ్ మనీతో పాటు షీల్డ్‌ను అందజేశారు. ద్వితీయ బహుమతిని ములుగు జిల్లా మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులకు పినపాక లైన్స్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి సతీష్‌రెడ్డి రూ.15,116 ప్రైజ్ మనీతోపాటు షీల్డ్‌ను బహుకరించారు. తృతీయ బహుమతిని గెలుచుకున్న క్రీడాకారులకు ఉమ్మడి





పినపాక ఎంపీపీ గుమ్మడిశెట్టి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ రూ.10,116 ప్రైజ్ మనీతో పాటు షీల్డ్‌ను బహుకరించారు. నాలుగో బహుమతి గెలుచున్న ఎంప్లాయిస్ టీం క్రీడాకారులను మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పగడాల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి రూ.5,116 ప్రైజ్ మనీతో పాటు షీల్డ్‌ను బహుకరించారు. గెలుపొందిన టీం క్రీడాకారులకు బహుమతులు ప్రధానానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సిఈ బిచ్చన్న, ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రమణ, సీనియర్ పాత్రికేయులు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా యువకులకు క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా వారికి క్రీడా పోటీలు నిర్వహించి వారిలో ఆత్మ స్థైర్యం పెంపొందించడానికి కృషి చేయడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. యువకులు చదువుతోపాటు క్రీడాలలో కూడా రాణించాలని తద్వారా వారికి ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అదేవిధంగా చెడు వ్యసనాలకి వారు మనసు దూరంగా ఉంటుందని మంచి భవిష్యత్తుకు దోహదపడుతయని సూచించారు. అదేవిధంగా నిషేధిత గంజాయి లాంటి అలవాట్లకు దూరంగా ఉండటమే కాకుండా తమ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో అనుమానాస్పదంగా, అసాంఘిక చర్యలకు ఎవరైనా పాల్పడితే పోలీస్ శాఖకు సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని అన్నారు. బిటిపిఎస్‌సిఈ బిచ్చన్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గెలుపు, ఓటమిలతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వెలగాలని సూచించారు. క్రీడల వలన ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తోట గంగాధర్‌ను ప్రెస్ క్లబ్ సభ్యులను అథిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తోట గంగాధర్, ఉపాధ్యక్షుడు కట్టా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బృహస్పతి, ట్రెజరర్ గంగాధర్‌రెడ్డి, క్రీడా విభాగం బొగ్గం రమేష్, సోలం వినయ్, లవకుమార్, బొల్లె నరేష్, లక్ష్మణ్, గుమాస్ శంకర్, సాంబశివరావు, రామకృష్ణ, మహిళా విభాగం నుంచి సున్నం శ్రీలత, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బిల్లా నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనపై మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీన సీఎం కేసీఆర్ జిల్లాలో పర్యటించనున్నందున కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ... నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం భవన సముదాయాన్ని ప్రారంభోత్సవం చేయనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కౌన్సిల్ సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రఘు, అధికారులు పాల్గొన్నారు.

## సత్వరమే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఈ నెల 14 న సంక్రాంతి పండుగ సందర్భంగా వేతనాలు సత్వరమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాష అన్నారు. ఆయన మంగళవారం కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల వేతనాలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు సకాలంలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వడంలేదని అన్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రదీప్‌కుమార్, సారయ్య, కాంతారావు, శివాజీ, నాగరాజు, దయాకర్, దాసు, ఉప్పలయ్య, రావులపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్‌పీఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10:



టీఎస్‌పీఈయూ-1535 నూతన సంవత్సరం క్యాలెండర్ మణుగూరు బీటీపీఎస్ సీఈ బిచ్చన్న మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకటరమణ, రవి, ముత్యాలరావు, రవిచంద్ర, సునిత, జానీబేగం, పుల్లారావు, వంశీకృష్ణ, రామ్మోహన్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, అనిల్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రగ్గుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10:



గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పగిడేరు గ్రామంలో 300 మంది నిరుపేద విద్యార్థులకు రగ్గులు, గిఫ్ట్ ప్యాక్ బొమ్మలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి సావిత్రి, ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి, ఉప సర్పంచ్ దామళ్ల దయాకర్, గువ్వ రాంబాబు, బుచ్చిరాములు, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సేవల ప్రక్రియగా హరిప్రియ ఫౌండేషన్

**- ఉపాధి అవకాశాల కోసం కృషి ఏఎంసీ ఛైర్మన్- ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే**





**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలించడమే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముందున్న ప్రధాన లక్ష్యమని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. ఇల్లెందులో మంగళవారం హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం హరిప్రియ ఫౌండేషన్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందు నుంచి ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దూర ప్రాంతాలు తరలి వెళ్లి కోచింగ్లు, జాబ్ మేళా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎందుకని అందుకు భిన్నంగా ఇల్లెందులోనే యువతీ యువకులను ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఎమ్మెల్యే హరిప్రియ కృషి చేస్తున్నారని కొనియాడారు. హరిప్రియ ఫౌండేషన్ ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా పలు కోచింగ్‌లను నిర్వహించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో హరిప్రియ ఫౌండేషన్‌కే స్థానం దక్కిందన్నారు. ఎంతో మేధో శక్తితో ఆలోచించి నియోజకవర్గంలో నిరుద్యోగులుగా ఉన్న యువతకు అవకాశాలు కల్పించడం కొరకు పలు సంస్థలతో చర్చించి జాబ్‌మేళ్ళా కార్యక్రమం నిర్వహించడం కొరకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ఇంతటితో ఆగకుండా ప్రతి నెలా ఏదో విధంగా ఏదో సంస్థలతో చర్చలు జరిపి జాబ్‌మేళాలు నిర్వహిస్తామని హరిసింగ్‌నాయక్ తెలిపారు. యువత కూడా ఎంతో పట్టుదలతో ఈ యొక్క జాబ్‌మేళ్ళాను సద్వినియోగం పరుచుకున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జాబ్‌మేళా కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, స్టూడియో ఎస్ ఎండి, సీనియర్ జర్నలిస్టు యుగేందర్, సీఐ బానోత్ రాజు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, పీవీ కృష్ణారావు, ఎస్.రంగనాత్, సుధీర్‌తోత్లా, ఎల్.కృష్ణ, జేకే శ్రీను, సిలివేరు అనిత, కడగంచి పద్మ, గిన్నారపు రజిత, కటకం పద్మావతి, ఎంటెక్ మహేందర్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, పాలడుగు రాజశేఖర్, మహేష్‌లు పాల్గొన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఎంపికైన 30 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపటం కోసం ఎంఎస్ఎంఈ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తూనే, మరోవైపు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించి నిరుద్యోగ యువతకు భరోసా ఇస్తున్నామన్నారు. మంచి స్పందన రావడమే కాకుండా 30 మంది ఎంపికవ్వడం విశేషమన్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ తల్లిదండ్రులు గర్వపడే విధంగా పని చేసి నిరూపించుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ కోరారు.

# ముంపు మండలాల ఉపాధ్యాయుల జీతాల రికవరీని ఆపాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ముంపు మండలాల ఉపాధ్యాయులు జీతాలు రికవరిని ఆపాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డకపోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయడంతో ఆ మండలాల్లో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత గల ఉపాధ్యాయులను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాలలో సర్దుబాటు చేసి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెల నెలా జీతాలు చెల్లించింది కానీ ఉపాధ్యాయుల యొక్క ప్రమేయం లేకుండా వారికి ఎటువంటి సమాచారం లేకుండా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి లేదా రెండు నెల జీతాలను ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అయితే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి లేదా రెండు నెలల జీతాల కంటే ఎక్కువ నెలల జీతాలు ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేసినట్లు చెబుతూ ఉపాధ్యాయులకు ఎటువంటి సమాచారం లేకుండా సమగ్రమైన సమాచారం తెప్పించుకోకుండా డిసెంబర్ నెల జీతాలను రికవరి పేరుతో నిలుపుదల చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేష ‾ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్‌నాయక్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల జీతాలను ఆకస్మికంగా నిలుపుదల చేయడంతో ఉపాధ్యాయులు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ మానసిక క్షోభను అనుభవిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు వివిధ బ్యాంకులో తీసుకున్న రుణాల యొక్క ఈఎంఐలు కట్టడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు పెనాల్టీలు కట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని, దీనిపై జిల్లా పాలనాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి పెట్టి ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయంపై సమగ్ర సమాచారాన్ని తెప్పించుకొని రికవరీ చేయాల్సిన డబ్బులను వాయిదా పద్ధతిలో రికవరి చేయాలని లేనిచో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు బి. శ్రీనివాస్, ఎం.శారద, జిల్లా కౌన్సిలర్ ఈ ముత్తయ్య, ఉపాధ్యాయులు బి. కస్నానాయక్, సిహెచ్ జానకి, టి. హరిలాల్, జి, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 13,14న రంగారెడ్డి జిల్లాలోని సార్ధ కన్వెన్షన్ హాలులో జరుగు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య కిషోర్‌సింగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ లో జరిగిన మండల ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు సబిత ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ,మాజీ మంత్రి వర్యులు కె. శైలజ, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరు అవుతారని,టీఎస్‌యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు, విద్యాభిమానులు, రిటైర్ట్ ఉపాధ్యాయులు హాజరుకావాని కోరారు. ఈ మహాసభలు ప్రభుత్వ విద్యారంగం,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానమును పునరుద్దరించాలని, ప్రభుత్వ విద్యారంగమును ప్రవేటీకరణ వైపు నెట్టేటివంటి ఎన్ఈపీ 2020ని రద్దు చేయాలని, పాఠశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించాలని, గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ కల్పించాలని, 2023 జూలై నుండి రావల్సిన పీఆర్‌సి కమిటిని వెంటనే నియమించాలని పలు డిమాండ్లతో మహాసభలు జరుగుతాయన్నారు. పలు తీర్మానాలను మహాసభలో చర్చించుండ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వాసం వరలక్ష్మి, మంగతాయి, నర్సింహారావు, ఉపాధ్యాక్షులు జానకి, మాలోత్ మాన్‌సింగ్, రాంజి, జ్యోతి, నాగునాయక్, వీరన్న, తిరుపతి, రాంచందర్, బాలునాయక్, లక్ష్మ, జ్యోతి, చెల్లమ్మ, ఉపాకిరణ్, కె. వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.





## జేకే ఓసీలో సేఫ్టీ మేనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో మంగళవారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియాలో శిక్షణ పొందిన డీజీఎం (కార్పోరేట్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్) గోపారాజు పాల్గొని అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగులకు, ఔఫ్‌లోడింగ్ సేఫ్టీ కమిటీ సభ్యులకు, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో అధికారులు, పర్యవేక్షకుల బాధ్యలను వివరించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో కార్పోరేట్ కంపెనీలకు ధీటుగా పోటీపడుతుందని, సింగరేణి సంస్థ కూడా నూతన యంత్రాలను ఉపయోగిస్తూ అనుకున్న ఉత్పత్తిని సాధిస్తుందని, అధికారులు, పర్యవేక్షకులు ఈ సేఫ్టీ మేనేజ్మెంట్ అమలుపరచినట్లయితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సీహెచ్‌పి ఇన్‌ఛార్జి క్రిస్టఫర్, వర్క్‌షాపు ఇంజనీర్ పవన్‌కుమార్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## వైద్యశాలను పరిశీలించిన డీసీహెచ్ఎస్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. డయాలసిస్ ఏర్పాటుకు జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. డయాలసిస్ ఏర్పాటకు వైద్యశాలలో ఎలా, ఎక్కడ ఏర్పాటు చేయాలో రోగులకు అనుకూలమైన ప్రదేశంను పరిశీలించి ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్‌కు పలు సూచనలు చేశారు. డయాలసిస్ సేవలు పూర్తి స్థాయిలో త్వరితగతిన అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేయాలని సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధికారి డాక్టర్ దినేష్ కోరారు. మంగళవారం పిహెచ్‌సిలో డాక్టర్ దినేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మద్రాస్‌తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ రాజేందర్‌నాయక్, సులానగర్ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బుజ్జిలు పాల్గొని కంటి వెలుగు ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రత్తయ్య, కార్యదర్శి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు నాగబండి వెంకటేశ్వర్లు, పోరండల శ్రీనివాస్, గుజ్జా విజయ వీసం శకుంతల పాల్గొన్నారు.

# అభిమానుల అభీష్టం మేరకే నా పయనం: పొంగులేటి

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : " అభిమానుల అభీష్టం మేరకే భవిష్యత్తులో నా రాజకీయ ప్రయాణం ఉంటుందని, ఎవరు నన్ను కోరుకుంటే అక్కడ నేనుంటానే తప్ప, నాకై నేనుగా ఇది కావాలని ., వద్దని నేను ఏనాడు ఆశించి రాజకీయం చేయలేదని " మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాజకీయ పయనం పై భవిష్యత్ కార్యచరణ ఏమంటే అని అడిగిన సందేహానికి పొంగులేటి నవ్వుతూ సమాదానం ఇచ్చారు. మండలం లోని నాచారం గ్రామంలో సోమవారం చీకటి ఆదినారాయణ ,రామయ్య ల మాతృమూర్తి రాఘవమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా వారికుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామంలో వర్కుట శ్రీనివాసరావు మాతృమూర్తి లక్ష్మీ అకాలమృతికి సంతాపంగా నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల పొంగులేటి సెక్యూరిటీపై టిఆర్‌యస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తర్వాత మొదటిసారిగా మండలానికి వచ్చిన పొంగులేటి పరామర్శ కార్యక్రమ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ నేపధ్యంలోనే అటు కేంద్ర ప్రభుత్వం అధనంగా కేంద్ర బలగాలను సెక్యూరిటీగా ఇవ్వనుందని వార్తలు



మాధ్యమాల్లో ప్రచారం కావడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నిండుకుందా...? అన్నట్లుగా నాచారం పరామర్శ పర్యటన వేదికగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్న పరిస్థితి. ఇదే క్రమంలో ఈ రోజు మీడియాల్లో వచ్చిన కొన్ని ప్రత్యేక వార్తా కథనాల ప్రకారం శ్రీనివాసరెడ్డి ఈ నెల 18 న బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాతో డిల్లీలో బేటీ కానున్నారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వీటన్నింటికి సమాదానం ఏమై ఉంటుందో అని పెద్దసంఖ్యలో పొంగులేటి అభిమానులు , టిఆర్‌యస్ పొంగులేటి కార్యకర్తలు హాజరయ్యారు. ఇదివరకు సహజంగానే పొంగులేటి కాన్వాయ్ కు ఉన్న ఫాలోయింగ్ కన్నా ఒక రెట్టు ఎక్కువుగా అభిమానులు స్వతహాగా వచ్చినట్లు పొంగులేటి అభిమానులు కొందరు తెలిపారు. ఇంత హాట్ టాపిక్‌గా రాష్ట్రం మొత్తం కేవలం ఒక ఖమ్మం మాజీ యంపి పై దృష్టి కేటాయించడమేంటని కొందరు విబిన్న రాజకీయాలకు చెందిన ప్రముఖులు చర్చించుకోవడం తో పలువురిలో అనుమానాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అందరూ ఊహించిన విధంగానే ఒక వేళ కమలం జెండా పట్టుకుంటారని అనుకుంటే, ఇప్పటి వరకు కమలాన్ని నమ్ముకున్న స్థానిక రాజకీయ ఆశావహులకు రాజకీయ న్యాయం జరగనుందా...? లేక పొంగులేటి ని నమ్ముకున్న వారికి కారు కాకుండా, కమలం ఐతే కలసివచ్చే రాజకీయ లాభం ఏమైనా ఉందా...? అనే చర్చలు మండలంలోని కార్యకర్తల మధ్యన తారాస్థాయి చర్చలకు దారితీస్తున్నాయి. కార్యక్రమంలో టిఆర్‌యస్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మాజీ డిసిసిబి డైరెక్టర్ తాళ్ళూరి బ్రహ్మయ్య, జారె ఆదినారాయణ, రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, దారా యుగంధర్, యరగొర్ల రాధాకృష్ణ, పర్వతనేని ప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, చామర్తి గోపి శాస్త్రి, సాయిల నర్సింహారావు, ఈశ్వర ప్రగడ నాగభూషణం, స్థానిక యువత ,తదితరులు పాల్గొన్నారు.

# కెమిలాయిడ్స్ ఆవరణలో రక్తదాన శిబిరం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: స్థానిక కెమిలాయిడ్స్ ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కెమిలాయిడ్స్, వికాస తరంగణిల ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమ్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కాగా ఈ శిబిరంలో 40 యూనిట్‌లను రక్తదాతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో



కెమిలాయిడ్స్ మేనేజర్ వి సుబ్రహ్మణ్యం, సహాయక మేనేజర్ వేణుగోపాల్, వికెడివిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు, ఆశ్రమ



హాస్పిటల్ వైద్యులు సబిత, సిబ్బంది మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులు పాదయాత్రను విజయవంతం చేయాలి

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, జనవరి 10, ప్రభాతవార్త : టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టనున్న పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ అన్నారు. పాత లింగాలలో మండల కాంగ్రెస్ కమిటీ సన్నాహక సమావేశంను మండల అధ్యక్షు లు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ నెలాఖరులో రేవంత్‌రెడ్డి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో పాదయాత్రను ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా నూతనంగా మండల కమిటీలు, సోషల్ మీడియా, బూత్ కమిటీలు, గ్రామ శాఖ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ప్రతి ఇంటికివెళ్ళి రైతులు, పేద కూలీలకు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలన్నారు. ఈ



సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు ధారావత్ అనురాధ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, హట్కర్ కిషన్, సర్పంచులు ధారావత్ బాలు, దారావత్ రాంజీ, కిన్నెర నాగయ్య, మాలోత్ రామచందర్, నిక్కిలి కళావతి, భూక్యా విజయమోహన్, ఉప సర్పంచ్ లు బానోత్ బాబు, భూక్యా సునీతశ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్‌రావు, బానోత్ మత్రునాయక్, హట్కర్ శంకర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి శ్రీను, బానోత్ దేవయ్య, ఆలోత్ లక్కు, లకావత్ బాసు, నల్లమోతు వెంకటనర్సయ్య, దిండిగల శబరి, భట్టు నాను, బత్తుల ఉపేందర్, చామంతుల విశ్వనాథం, చల్ల శ్రీరాములు, చెరుకుమళ్ళ బుచ్చయ్య, కమటం వీరయ్య, కొండ మల్లయ్య, వెన్ను రామనాథం, శ్రీనివాస్, కోలా వెంకటేశ్వర్లు, గాడేపల్లి నర్సయ్య, వంగూరి శ్రీను, మొగిలి శ్రీను, కమటం వెంకటేశ్వర్లు, హెచ్చు బ్రహ్మం, పండగ కోటేశ్వరరావు, కమటం వెంకన్న, మైనార్టీ నాయకులు సయ్యద్‌ఖాసీం, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, మాలోత్ భావ్‌సింగ్, వల్లభనేని అశోక్, అజ్మీరా శివ, దొడ్ల వేణు, ఆలోత్ మోహన్, శిలాసాగరపు నాగేశ్వరరావు, బానోత్ ఉపేందర్, దేవుండ్ల నాగేశ్వరరావు, బానోత్ రవి, బత్తుల నాగరాజు, శివరాత్రి చినబాబు, లావుడ్యా సాయి, లావుడ్యా వినోద్, బావుసింగ్, బానోత్ లాలు, బానోత్ భావుసింగ్, మయూడ్ హరిదాస్, లకావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) తయారీపై మంగళవారం కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారిచే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 2023-24వ సంవత్సరం బడ్జెట్ తయారీని జీపీడీపీ ద్వారా మాత్రమే చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్, డాక్టర్ జి. శిరీష, హెల్త్ సూపర్‌వైజర్ ఎం. రాజు, మిషన్‌భగీరథ వర్క్‌ఇన్స్‌పెక్టర్ బి. అంజంరాజు, పంచాయితీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రు, పెంద్ర అనిల్‌కుమార్, రవి, సురేష్, భాస్కర్, రమేష్, అనిల్‌కుమార్, పార్వతి, అనురాధ, విజయ, అధికారులు పాల్గొన్నారు.




## నూతన జిల్లా కలక్టరేట్ కార్యాలయ భవనసముదాయాన్ని పరిశీలించిన జడ్‌పిటిసి



దమ్మపేట రూరల్ ,జనవరి 10 ప్రభాతవార్త : ఈ నెల 12 న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా కలక్టరేట్ భవన సముదాయ ప్రారంభోత్సవానికి విచ్చేయు సందర్భంలో పనులను పరిశీలించారు దమ్మపేట జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు. మంగళవారం ఆయన జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్యతో కలిసి కలక్టరేట్ భవన సముదాయలను పరిశీలన చేశారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉండకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఉన్న అందరూ జడ్‌పిటిసి లు కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య తో పాటుగా ఇతర మండలాల జడ్‌పిటిసిలు పలువురు ఉన్నారు.

## సిఐటియు జెండా ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త: సిఐటియు జాతీయ మహాసభలు ఈనెల 18 నుండి జరుగుతున్న నేపధ్యంలో మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం, హమాలీ అడ్డా వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో దేశ ఆర్థిక సార్వభౌమత్యాన్ని కాపాడుకుందాం. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకుందాం, కార్మిక కర్షక మైత్రి కొనసాగిస్తాం, మోడీ సర్కార్ ఎనిమిది సంవత్సరాలుగా అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విదానాలను నిరశిస్తూ పోరాటాలను ముమ్మరం చేస్తాం, దేశాన్ని కుల మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను, కార్మికులను చీల్చుతున్న ఆర్‌ఎస్ఎస్ హిందు మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం, దేశంలో శాంతిని నెలకొల్పేందుకు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ముందుకు సాగుదాం అని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నర్సింహారావు, అప్పన్న, ఏసు, ఖాసీం, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

దమ్మపేట, జనవరి 10 ప్రభాతవార్త:



జనవరి 11న బెంగుళూరులో జరుగుతున్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ విబాగాల సంయుక్త జాతీయ మహాసభకు అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని సంఘ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగా పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్మాత్మకంగా జరుగుతున్న సభలకు ప్రతీ మండలం నుండి తరలి రావాలని కోరారు. అంతే కాకుండా ఎంఆర్‌పిఎస్ కండువా, జెండాలత సభకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావూరి వీరయ్య మాదిగ, రాయల పుల్లారావు మాదిగ, కొలికపోగు ముసలయ్య మాదిగ, బండ్ల లక్ష్మయ్య మాదిగ, కోలేటి ఫకరీయ , నార్లపాటి సుబ్బారావు, గాలంకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి





**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 10**

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో కారేపల్లి, కామేపల్లి మండలాల స్తాయి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. జూపలి ్ల వినోద తృతీయ వర్ధ్దంతి సందర్భంగా నాగేందర్, అశోక్, కుమార్తె రమణలు ఆర్ ఎంపి డాక్టర్ చందు ప్రోత్స హంతో ఈ టోర్నమెంటు నిర్వహస్తున్నట్లు చెప్పారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలంలు మాట్లాడుతూ గ్రామ సా్ుయిలో క్రీడలు నిర్వహించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారుల్లో తమ ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామీణ క్రీడాకారులు నేడు జాతీయ అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలల్లోను క్రీడా మైదానాలు ఉండాలని విద్యతో పాటు క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. ఈ పోటీలలో ప్రధమ బహుమతిగా రూ. 15116లు, ద్వితీయ బహుమతిగా రూ. 11116లు ఇవ్వనున్నట్లు తెలుపుతూ ఈనెల 17వరకు టోర్నమెంట్లు నిర్వహస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, శివరాత్రి అచ్చయ్య, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, జూపల్లి రాము, మర్స కట్ల రోశయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, వాంకుడోతు నరేష్ పాల్గొన్నారు.

# విద్య నేర్చుకున్న పాఠశాలకు చేయూత అందించడం అభినందనీయం

**వైరా, జనవరి10,ప్రభాతవార్త:**

విద్య నేర్చుకున్న పాఠశాలకు చేయూతను అందించడం అభినందనీయమని సీఎల్పీ నాయకులు, మధిర శాసనసభ్యులు మల్లు భట్టీవిక్రమార్క అన్నారు. మంగళవారం వైరాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జంగా భద్రాచలం, మంగతాయారమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు పాఠశాలలో గ్రంధాలయం ఏర్పాటుకు, డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు రూ.5లక్షలు ఆర్ధిక చేయూతను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మల్లు భట్టీవిక్రమార్క, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుతో కలిసి ప్రారంభించిన అనంతరం భట్టీవిక్రమార్క మాట్లాడుతూ ఎక్కడో ఉండి వారి చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మేలైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్ధిక చేయూతనందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు,



జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ లక్ష్మీ, జంగా శేఖర్‌కుమార్, హనుమంతరావు, భుజంగరావు, మణికుమార్, దుర్గా, కుమారి, సుధారాణితో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు

**వైరా, జనవరి10,ప్రభాతవార్త:**

స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల మధ్య హోరాహోరీగా ముగ్గుల పోటీల జరిగింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులను రకరకాల భూదేవిని అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ సంక్రాంతి అనే




రంగుల రంగవల్లికల ప్రత్యేకత అని ప్రతి ముంగిలో ముగ్గులు ముద్దే వివిధ రకాల రంగులు మధ్యలో గొబ్బెమ్మలు పెట్టి అలంకరిస్తారు. ఈ ఏడాది కూడా అందరూ ప్రత్యేకమైన రంగవల్లికలతో అందరూ ఇంటి ముందు అలంకరించుకొని ఆయా ఆరోగ్యాలతో సుఖసంతో షాలతో అందరూ వర్ధిల్లాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, గాయిని బేగం, డాన్స్ మాస్టర్ కిరణ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొడుగులు పంపిణీ




**వైరా, జనవరి10,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర వీధి వ్యాపారులకు గొడుగులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, చక్రవర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో గుప్తా

**కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:**



కామేపల్లి న్ ర్స రీ ని ఎంపీడీవో పీవీ ఎస్ఎన్ గుప్తా మంగళవారం సం దర్శిం చారు. ఈ సంద ర్భంగా మొక్కల పెం పకం, సంరక్షణకు సంబం ధించి తీసుకుంటున్న చర్యలను పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. నర్స రీలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదే విధంగా పల్లె ప్రకృతి వనంలో కూడా మొక్కల అభివృద్ధి, సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఉట్కూరు నర్స రీని కూడా ఎంపీడీవో గుప్తా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్‌నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.





## సాయిబాబా ఆలయంలో అయ్యప్పల ఇరుముళ్లు



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 10**

కారేపల్లిలోగల సాయిబాబా ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములు రాము, నరేష్‌స్వాములతో పాటు 30 మంది స్వాములు ఇరుముళ్లు స్వీకరించారు గురుస్వాములు గొడుగు శ్రీనివాస్, బాలకష్ణ స్వాముల ఆద్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వాములకు ఇరుముళ్లు స్వీకరించారు. గత 41 రోజులుగా కమిటి ఆధ్వర్యంలో మాలాదారులైన అయ్యప్పలకు నిత్యాన్నదానంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించారు ఇరుముళ్ల కార్యక్రమాలకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, మండల బిసి సంఘ అధ్యక్షులు పిలి వెంకటేశ్వర్లు, నాయకులు అజ్మీర వీరన్న, గంగరబోయిన సత్యనారాయణ, శివ, బాషా, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 10**

సింగరేణి మండలం గాంధీనగర్‌లో సోమవారం సాయం త్రం అరెం శ్రీను అనే రైతు భూపతిరాయచెరువు ఆయకట్టు కింద వరిపోలం నుండి ట్రాక్టర్ ద్వారా తన ఇంటికి వరిగడి తరలిస్తున్నారు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు 11కెవి వైర్లు తగలటంతో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఎగిసిపడి ట్రాక్టర్‌కు అంటుకోవడంతో గడ్డి దగ్ధం అయింది. డ్రైవర్ చాకచక ్యంగా గడ్డిని తొలగించటంతో గడ్డి పూర్తిగా కాలిపోగా పాక్షికంగా ట్రాక్టర్ దెబ్బతింది. ఈ ఘటనలో రూ. 15వేలకు పైగా నష్టం

## కేంద్ర మంత్రి వర్మకు బిజెపి శ్రేణులు స్వాగతం



**వైరా, జనవరి10,ప్రభాతవార్త:**

కేంద్ర మంత్రి బిఎల్.వర్మ పార్లమెంటు ప్రవాస యోజనా కార్యక్రమం సందర్భంగా బోనకల్ నుండి తల్లాడ వెళుతుండగా వైరా రింగు రోడ్డు వద్ద బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్‌నాయక్ శాలువాతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఏలే భద్రయ్య, తూమాటి నరేష్, నల్లమోతు రమేష్, కోసూరి గోపాలక్రిష్ణ, నల్లబోలు వెంకటక్రిష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి ఆర్టీసిని ఆదరించండి

### సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

పెనుబల్లి, జనవరి 10, (ప్రభాతవార్త)

సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి, అందరూ ఆర్టిసిని ఆదరించాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం పెనుబల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామపంచాయితీలో సర్పంచ్ కాక రుద్రజారాణి అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్ళుగా సురక్షిత సేవలు అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న ఆర్టిసిని ఆదరించాలని అన్నారు. ఆర్టిసి సంస్థ ప్రజలకు అనేక రాయితీలను అందిస్తుందని, ఉచిత బస్‌పాస్‌లు ఒకటి నుండి పదో తరగతి




చదివే బాలికలు 18 సంవత్సరాల్లోపు వారికి, ఒకటి నుండి ఏడవ తరగతి చదివే బాలురు 12 సంవత్సరాల్లోపు వారికి, దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు, వీటితోపాటు డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయాలని కోరారు. సత్తుపల్లి నుండి తిరుపతికి ప్రతి రోజు మధ్యాహ్నం గం. 3.00లకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. పెద్దలకు ఛార్జి రూ.900/-లు, పిల్లలకు రూ. 480/-లు అని వారం రోజుల ముందుగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న వారికి రూ. 300/-లు అదనంగా చెల్లించినట్లయితే దర్శనం టికెట్లు కూడా అందించనున్నట్లు ఆమె తెలిపారు. శిక్షణ కలిగిన డ్రైవర్లు ఉండటం వలన ఆర్టిసిలో సురక్షిత ప్రయాణం సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రజారాణితో పాటు పంచాయితీ సెక్రటరి గాయం రామారావు, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, వై. నరసింహారావు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయండి



తల్లాడ, జనవరి 10, (ప్రభాతవార్త)

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, టీపీసీసీ కార్యనిర్వాహక కమిటి సభ్యులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల ప్రకారం మంగళవారం తల్లాడ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మాట్లాడుతూ హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అన్ని గడపలకి తీసుకెళ్ళి, రైతుల కోసం రూపొందించిన రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ వివరించి, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు. తల్లాడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ మిజోర్నిను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు హుస్సేన్, టౌన్ అధ్యక్షులు నాగిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, రాఘవ బిసి సెల్, వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్, అంజి ఎస్టీ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణార్జునరావు, జమాన్, నరసింహారావు, తెనాలి నాగ బసవ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుప్పట్ల పంపిణి



కల్లూరు, జనవరి 10, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయితీ పరిధిలోగల వెంకట రామాపురం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, రావికంపాడు పాఠశాలల విద్యార్థులకు కల్లూరు తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పిల్లలకు చలి నుండి రక్షణకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాధిఖ్ అలీ, వెంకట్రామాపురం పాఠశాల హెచ్ఎం అప్పారావు, రజిత, రావికంపాడుహెచ్ఎం పద్మ, పాఠశాల యజమాని కమిటీ ఛైర్మన్ వల్లబోయిన హరీష్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు, పాల్గొన్నారు.

## కేశవరావు మృతి పౌరాణిక నాటకానికి తీరని లోటు



తల్లాడ, జనవరి 10, (ప్రభాతవార్త)

ప్రముఖ పౌరాణిక, చారిత్రాత్మక, సాంఘీక నటుడు చీకటి కేశవరావు ఇటీవల మృతిచెందారు. మంగళవారం ఆయన దశదిన కార్యక్రమానికి పౌరాణిక నాట్యమండలి సభ్యులు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పౌరాణిక నటులు ఉల్లిపార్థసారథి, నున్నా సాందీపులు, గుమ్మ వలరాజు, మల్లిడి శేషయ్య, రాయపాటి వెంకటయ్య, ఉల్లి సత్యనారాయణ ఆపతి రాములు సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కేశవరావు మృతి పౌరాణిక నాటకానికి తీరని లోటన్నారు.

## ఇంటర్ విద్య బలోపేతంపై జి.జే.ఎల్.ఏ కృషి



కల్లూరు, జనవరి 10, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఇంటర్ విద్య బలోపేతం కొరకు రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం (జి.జే.ఎల్.ఏ) ప్రభుత్వ ఇంటర్ విద్య బలోపేతం కొరకు రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ మంగళవారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జి.జే.ఎల్.ఏ అధ్యక్ష కార్యదర్శులు యం. సతీష్, డి. ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో కార్పోరేట్ కళాశాలలను మించి ఉత్తమ విద్యను అందిస్తున్నాయని, నూతన సాంకేతికతను వినియోగించుకుని డిజిటల్ విద్య వైపు కూడా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఇంటర్ విద్యా కమీషనర్ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రత్యేకంగా ఎంసెట్, ఎన్ఇఇటీ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అధ్యాపకులందరూ కలిసికట్టుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక శ్రద్ధను కనబరిచి, విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.జే.ఎల్.ఏ, ప్రభుత్వ ప్రిన్సిపాల్స్ సంఘం 2023 క్యాలెండర్‌ను సభ్యులందరూ కలిసి ఆవిష్కరించారు.

## సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన బీజేపీ నాయకులు



సత్తుపల్లి, జనవరి 10, (ప్రభాతవార్త):

సత్తుపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా సాగవుతున్నటువంటి పామాయిల్ పంటల సామర్థ్యానికి ప్రస్తుతం ఉన్నటువంటి కర్మాగారాలు సరిపోనందున మరో రెండు అధనపు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర సహకారశాఖ సహాయ మంత్రి వర్యులు బీఎల్ వర్మకు మండల బీజేపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. అదే విధంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, బుగ్గపాడు ఫుడ్ పార్క్‌ను అభివృద్ధి చేసి వేగవంతంగా ప్రారంభించాలని, అలాగే సత్తుపల్లికి పాసింజర్ రైలును మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, బస్కర్ని వీరం రాజు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మున్నా మిత్రా, తదితరులు పాల్గొన్నారు.

## పోపూరి కన్‌స్ట్రక్షన్స్ డ్రిల్లింగ్ పనుల పరిశీలన



పెనుబల్లి, జనవరి 10, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని లింగగూడెం రెవెన్యూలో గల గుట్టల్లో జరుగుతున్న పోపూరి కన్‌స్ట్రక్షన్స్ డ్రిల్లింగ్ పనులను మంగళవారం మండల తహశీల్దార్ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాస్టింగ్ పర్మిషన్లు, గ్రావెల్ తవ్వకాలపై ఉన్న పర్మిషన్లు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. గుట్టల త్రవ్వకాల అనంతరం ఫిల్లింగ్, గ్రీనరీ చేపట్టకపోవడం పట్ల తహశీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ మండల సన్నాహక సమావేశం

పెనుబల్లి, జనవరి 10, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, రాష్ట్ర, జాతీయ నాయకులు ముఖ్య అతిధులుగా ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ (బీఆర్ఎస్ ఆవిర్భావ మొదటి సభ విజయవంతానికి సప్తపది ఫంక్షన్ హాల్‌లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం గం. 3.00లకు జరిగే ఈ సన్నాహక సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డిలు పాల్గొంటారని కావున బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామపంచాయితీల్లోని వార్డులు అన్ని కమిటీల సభ్యులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు, అన్ని గ్రామ శాఖల నాయకులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన తెలిపారు.

## 31 లోగా శ్రీనిధి రుణాలు చెల్లించాలి

సత్తుపల్లి, జనవరి 10, (ప్రభాతవార్త):

శ్రీ నిధి ద్వారా రుణాలు పొందినటువంటి మహిళలు ఈ నెల 31వ తేదీలోగ తీసుకున్న రుణాలు చెల్లించినట్లయితే కొత్త రుణాలు మంజూరు చేస్తామని శ్రీ నిధి రివ్యూ సమీక్షా సమావేశంలో డీపీఎం శ్రీనివాస్, ఆర్ఎం రవీంద్ర నాయక్‌లు వెల్లడించారు. సత్తుపల్లి శ్రీ శక్తి భవనంలో మంగళవారం ఏపీఎం సుబ్బారావు ఆధ్వర్యంలో సీఎఫ్ బీఎల్ శ్రీనిధి రివ్యూ న సమావేశంలో రుణాలు సకాలంలో తీసుకొని చెల్లించిన వారికి కొత్త రుణాలు మంజూరవు తాయని అన్నారు. సీఎఫ్, బీఎల్ శ్రీనిధి బకాయిలు వున్న 20 గ్రామ సంఘాలు ఈఓ ఏలు నెల 31వ తేదీలోగా వసూళ్ల ప్రణాళిక చేసి ఒప్పంద ప్రతం తీసుకోవడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఫామ్ ఏపీఎం జ్యోతి, డిఎంజీ జనార్ధన్‌రావు, మేనేజర్ చంటి, సీసీలు రామా రావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేందర్, ఈఓఏలు , అకౌంటెంట్, ఆపరేటర్ పాల్గొన్నారు.

# ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ధర్నా

నేలకొండపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని సబ్‌ట్రెజరరీ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయంల వద్ద ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వారు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ ఆయా సంభందిత కార్యాయం అధికారులకు వారు వినతి పత్రాలను



అందచేసారు. ఈ సందర్భంగా ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. పెన్షనర్‌లకు ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ అందించాలని, నాలుగో పిఆర్సీ పెండింగ్ జీవోలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 4 డిఆర్‌లను వెంటనే చెల్లించాలని, మెడికల్ రియంబర్స్ మెంట్‌ను రూ.5లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, పాలేరు డివిజన్ ప్రధానకార్యదర్శి చిట్ల భాస్కరరెడ్డి, నాయకులు మానుకొండ దుర్గారావు, సీతారాంరెడ్డి, రామలింగం, కందిమళ్ళ గోపాలకృష్ణ, రేపాల చలపతిరావు, బండి రామ్మూర్తి, మంకెనపల్లి నర్సింహరావు, ఎస్‌కే.బాషా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## వార్త క్యాలండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్

నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

2023 నూతన సంవత్సర వార్త క్యాలండర్‌ను మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దార ప్రసాదు మాట్లాడు ప్రజల హృదయ ప్రతిధ్వనిగా 'వార్త' పత్రిక పని చేస్తున్నందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరై మాధవి, ఆర్‌టిఐ కార్యకర్త రాయపూడి శ్రీనివాసరావు, వార్త విలేకరి అత్తులూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ



తిరుమలాయపాలెం,డిసెంబర్ 10, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో అమృత సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేద 30కుటుంబాలకు నిత్యావసర సరుకులు అమృత సోషల్ సర్వీసెస్ చైర్మన్ వెల్లంపల్లి రాదిక రాజేంద్రప్రసాద్ అందించిన సరుకులను ఎవ్వరు సంస్థ సభ్యులు ఎడ్లపల్లి అరుణ బుచ్చయ్యల చేతుల మీదుగా పేదలకు సరుకులు పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సుమారు 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అమృత సొసైట్ సర్వీస్ స్వచ్చంద సంస్థ నిత్యావసర సరుకులు పంపినీ చేసి వారి ఆసరగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి అరుణ బుచ్చయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారికి కళ్యాణలక్ష్మీ చెక్కు అందజేత



గార్ల, జనవరి10 ప్రభాతవార్త:

ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ సూచనల మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో తహశీల్దార్ ఈ.రాము చేతుల మీదుగా లబ్దిదారి అలవాల అన్విత తల్లి అలవాల రీటకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మీ, షాధిముభారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి పెళ్ళిండ్లు అయిన ఆడపడుచు లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా లబ్దిపొందారని బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ సూచించారు.

## కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్



తిరుమలాయపాలెం, జనవరి 10, ప్రభాతవార్త :

కందాళ ఫౌండేషన్ అంటే పాలేరు నియోజకవర్గ ప్రజలకు నమ్మకం, భరోసా అని బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కేశరాజు, శ్రీలత అన్నారు. మహమ్మదాపురం, మాదిరిపురం, భూక్యాతండా, బొడతండా గ్రామాల్లో మంగళవారం ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి అభిమానులచే రూపొందించిన 2023 క్యాలెండర్‌ని మంగళవారం ఇంటింటికి పంపిణీ చేశారు. అత్యవసర పరిస్దితుల్లో ఆర్దరాత్రి తలుపు కొట్టిన ఆదుకునేందుకు ముందుండే ఏకైక నాయకుడు కందాళ మాత్రమే నన్నారు. బాలిక విద్యను ప్రోత్సహిస్తూ సొంత నిధులతో విద్యార్ధులకు బస్ ఫాస్, ఉచిత కోచింగ్, ఉన్నత విద్యను అభ్యసించుటకు పెద్ద ఎత్తున ఆర్దిక సాయం చేస్తూ అండగా నిలిచారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా అందిస్తున్న సేవలను సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు సైతం ప్రశంసించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సొసైటీ చైర్మన్ కేశరాజు శ్రీనివాసరావు, యాతాకుల వెంకన్న, వార్డు సభ్యులు గార్ల కృష్ణ, వెంకటేష్, పాల్గొన్నారు.

**– కందాళ క్రీడా దుస్తులు పంపిణీ**

మండలంలోని రాజారం గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామస్దులకు కందాళ నూతన సంవత్సర క్యాలెండర్‌లని అందజేశారు. ఈ కార్యక్రమంలో సామ వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, రంగాపురం రవి, తిరుమలరెడ్డి, రవీందర్‌రెడ్డి, కొప్పుల రవీందర్‌రెడ్డి, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### సిఐటియు అఖిలభారత మహాసభలు విజవంతం చేయాలి

హసన్‌పర్తి ప్రబాతవార్త జనవరి 10:

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఈ నెలలో 18నుండి22 వరకు నిర్వహించే సిఐటియు 17వ జాతీయ మహాసబలను జయప్రదం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి సమీపంలో సిఐటియు మహాసబలు జయప్రదం చేయడానికి జెండా ఆవిష్కరించారు. జాతీయ కమిటి ఇచ్చిన పిలుపులో బాగంగా మండల కన్వీనర్ పుల్లా అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంకు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంథర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఉధ్యోగ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. 1970లో ఇవిర్భవించిన సిఐటియు 50వసంతాలు పూర్తి చేసుకుని 17వ మహాసబలను చేసుకుంటుందని అన్నారు. దోపిడీకి గురైన సమాజం మార్పు కోసం ప్రజలను కార్మికులను చేతన్య వంతం చేయడానికి అనేక పోరాటాలు చేసిందని తెలిపారు.

## జీవన ఎరువులు వినియోగం పెంచాలి



ముదిగొండ,జనవరి 10, ప్రభాతవార్త :

రైతులు భూమిలో భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని మండల వ్యవసాయ అధికారిని రాధా మంగళవారం సూచంచారు. మండల పరిధిలోని బాణాపురం, వనంవారి కిష్టాపురంలో రైతులకు భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సంరద్భంగా ఆమె మాట్లాడుతూ.... రైతులు అనవరసంగా ఎరువులను వినియోగిస్తున్నారని, కాంప్లెక్స్ ఎరువుల వినియోగంతో భూమిలో భాస్వరం నిలువలు పెరిగిపోయాయన్నారు. భూమిలో పెరుకుపోయిన ఈ భాస్వరం నిల్వలను కరిగించేందుకు రైతులు జీవన ఎరువుల వినియోగాన్ని పెంచి భూమిని కాపాడుకోవడంతోపాటు, సారవంతమైన భూమిగా తయారు చేసుకోవడంతో స్వచ్ఛమైన పంటలు పండించుకోవచ్చున్నారు. పీఎం కిసాన్ పథకం కోసం ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని ఏవో రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వంపీ, రఘు, నవీన్, కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

## ముగ్గుల విజేతలకు బహుమతులు అందజేత



నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

సంక్రాతి పండుగను పురస్కరించుకుని సంతూర్ వారి సౌజన్యంతో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజేశ్వరపురం గ్రామం నందు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేసారు. , ఇంగ్లీష్‌బాషా పోటీలో ప్రధమ స్దానం పొందిన విద్యార్ది సాయి హర్షిత్‌కుమార్, సాంఘికశాస్త్రం ప్రతిభా పరీక్షలో ప్రధమ స్దానం పొందిన మంజునాధేశ్వరీ, సైన్స్ ఇన్స్ ఫైర్‌లో జిల్లా స్దాయికి ఎంపికైన విద్యార్దులు రామ్‌చరణ్, దీక్షితలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెన్, కార్యదర్శి పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కోశాధికారి భవనగిరి యుగంధర్, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, భవనాసి దుర్గారావు, వల్లంచెట్ల భాస్కరరావు, జివి రమణగుప్తా, పొన్నగాని శ్రీనివాసరావు, కొంగర నారాయణరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అక్కినేని లక్ష్మీ, పాలడుగు జయలలిత, సుంకర ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

## నేడు నడికూడలో బీజేపి రైతు నిరసన

నడికూడ,ప్రభాతవార్త:

నేడు నడికూడలో బీజేపిఆద్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి తెలిపాం గత సంవత్సరం వడగండ్ల వానలకు నష్టపోయిన మిర్చి రైతులకు లక్ష రూపాయలు,మక్క రైతులకు యాబై వేల రూపాయలు ఏకకాలంగా రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.

## బీఎస్పీ పార్టీలో చేరిన కిషన్‌రావు

నడికూడ,ప్రభాతవార్త:

బీసి రైతు విభాగం రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు భహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డా.ఆర్,ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో చేరారు. కిషన్‌రావు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా అ గ్రవర్ణ రాజకీయ పార్టీలుబీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకోవడం

# తెలంగాణ సర్కారు రైతు వ్యతిరేకి

**కేంద్ర నిధులు దారి మళ్లిస్తున్నారు**

**తెలంగాణలో వచ్చేది బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారే**

**పాత్రికేయుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ**



*ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి :*

రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బంది పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం రైతు విరోధి ప్రభుత్వమని కేంద్ర సహాయ మంత్రి ఎల్ వర్మ మంగళవారం పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... లోక్‌సభ ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్ళించి కేంద్ర పథకాలను తమ పథకాలుగా చిత్రీకరించి ప్రజలకు మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన సర్పంచుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుందని ఆయన అన్నారు. గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా ఎదురు పెట్టుబడులు పెట్టి పనులు చేయించిన సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చ ప్రజా ప్రతినిదులుగా ఉన్న సర్పంచులను అవమానపరిచేదిగా ఉందిన ఆయన అన్నారు. తెలంగాణలో పేదల కోసం రైతుల కోసం నిరుద్యోగ యువత కోసం పని చేసి ప్రభుత్వం రావాలని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కచ్చితంగా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రదానమంత్రి మోడీ విధానాల పట్ల కష్టపడి పనిచేసే బీజేపీ నాయకత్వం పట్ల తెలంగాణ ప్రజలు ఆకర్షితులవుతున్నారని బీజేపీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా భారీ చేరికలకు సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. అయితే ఎవ్వరేవరు చేరబోతున్నారనే విషయం స్పష్టంగా చెప్పకుండా సూచనప్రాయంగా ఇకనుంచి బీజేపీ కేంద్ర పార్టీకి కూడా తెలంగాణ పేరు ఎత్తగానే ఖమ్మం జిల్లా కనిపిస్తుందని, అటువంటి పరిస్దితులు ఏర్పడుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ప్రతి పథకం పేదవాడికి నేరుగా చేరేందుకు జన్ధన్ యోజన బ్యాంకు ఖాతాల ద్వారా మోడీ బాటలు వేశారని ఆయన అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పార్లమెంటు సాక్షిగా ప్రభుత్వం పేదల కోసం కేటాయిస్తున్న నిధులు వారికి చేరేలోగా రూపాయికి 15పైసలు మాత్రమే చేరుతున్నాయని వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రధానమంత్రి పేద ప్రజల చేత జన్ధన్ యోజన పేరుతో జీరో అకౌంట్లను ప్రారంబింప చేశారని ఆయన అన్నారు. దేశంలో 45కోట్ల ఖాతాలు తెరిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయా ఖాతాల ద్వారా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఉదాహరణకు కిసాన్ సన్మానం యోజన పథకం కింద ప్రతి రైతుకు రూ. 2వేలు చొప్పున ప్రధానమంత్రి ఒక్క బటన్ నొక్కితే అందరి ఖాతాల్లోకి డబ్బులు చేరాయని ఇందులో ఎటువంటి కోత పడలేదని ఆయన అన్నారు. ఇక జాతీయ రహదారుల నిర్మాణం విషయానికి వచ్చినప్పుడు ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు వచ్చాయని ఇదంతా కేంద్ర ప్రభుత్వం చొరవ వల్ల సాధ్యపడిందన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలాకాలం ఉపయోగించుకోలేదని దీనివల్ల రూ. 5లక్షల వరకు ఆరోగ్య భీమాను పేదలు కోల్పోయారని బీఎల్ వర్మ ఆరోపించారు. ప్రధానమంత్రి తన తల్లి మృతి చెందిన రోజు కూడా దహన సంస్కారాలు నిర్వహించి ఆ రోజు కూడా దేశం కోసం పనిచేశారని సెలవు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా అధికారులను జాగృతం చేసి కేంద్ర ప్రభుత్వం పథకాలన్నీ సజావుగా అమలు జరిగేలాగా చర్యలు తీసుకునేటట్లు తాను అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు కేంద్ర నిదులతో జరిగిన పనులకు కూడా తామే టెంకాయ కొట్టి ఆ పనులు తాము చేయించినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బీజేపీ వైపు భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గళ్ళ సత్యనారాయణ, ఖమ్మం గంట్యాల విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు సన్ని ఉదయ ప్రతాప్, ఉమారాణి, గత ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేసిన ఉప్పల శారద, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు

**ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్**

**ఈ నెల 18న సీఎం చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ ప్రారంభం**



*ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త :*

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపద్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ అంతరాయం కాకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాట్లకు సిద్దం కావాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం వద్ద నిర్మించిన నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) ప్రారంభోత్సవం అనంతరం జరిగే భారీ బహిరంగ సబకు రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు జాతీయ, రాష్ట్ర వీవీఐపీలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) పోలీస్ కమిషనర్ సందర్శించారు. కలెక్టరేట్ పరిసరాలను పరిశీలించారు. హెలిఫ్యాడ్ స్దాలం, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్‌చంద్రబోస్, అడిషనల్ డీసీపీ (ఎఆర్) కుమారస్వామి, ఏసీపీలు భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, వెంకటేష్, రెహమాన్, రవి, మంత్రి పీఏ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు జిల్లా అధికారులు సర్వం సన్నద్దంగా ఉండాలి

**- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న అన్ని శాఖల జిల్లా అధికారులు సర్వం సన్నద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంగళవారం ఆయన అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ అనంతరం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో ఏర్పాటు చేసిన సభావేదిక నుంచి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నందున స్టేజి, షామియానా, సెట్టింగ్ ఏర్పాట్లపై ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ ద్వారా తిరిగి హైదరాబాద్ వెళ్లనున్నారని అన్నారు. సమీకృత జిల్లా అధికారుల సేముదాయపు కార్యాలయ భవన ప్రాంగణంతో పాటు ప్రకాశం స్టేడియం వరకు ఏర్పాటు చేయనున్న రెండు హెలిప్యాడ్‌లు ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆర్అండ్‌బీ ఈఈకి సూచించారు. సీఎం పర్యటించనున్న ప్రాంతాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీ రూట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, జనరేట్‌ను సిద్దంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈ సుధాకర్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అధికారులతో సమీక్షించిన కలెక్టర్, విప్, ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులతో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహజంచారు. సీఎం పర్యటనకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. సుమారు 32 శాఖల అధికారులు ఒకే కార్యాలయంలో పరిపాలన ప్రారంభించినందున ప్రజలకు సేవలు సులభతరం కానున్నాయన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారాలకు కలెక్టర్ కార్యాలయం వేదికగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన విప్

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న చిన్న చిన్న పనులను పరిశీలించారు. వెంటనే వాటిని పూర్తి చేయాలని, గురువారం సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఎలాంటి అడ్డు లేకుండా చూడాలన్నారు. అనంతరం భద్రత, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వినీత్‌తో మాట్లాడారు.